షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 271 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ గురువారం 15 ఆగస్టు 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 270 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Thursday 15 August 2024 PAGES : 8 PRICE : 5/-

వంటవారు కావలెను
ప్రకాశం జిల్లా పొదిలి పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న టిఫిన్ మరియు మినిమీల్స్ హోటల్ నందు పని చేసేందుకు అనుభవం కల్గిన వంట వారు కావలెను. కుటుంబంతో వచ్చి పని చేయవలెను. వసతి, భోజనం ఉచితం.
Contact : 9966665060

డీజీపీ ద్వారకా తిరుమల రావు

సంచలన నిర్ణయం



వెయిటింగ్‌లో ఉన్న 16 మంది డీజీపీలు హెడ్‌క్వార్టర్స్‌లో అందుబాటులో లేరని మెమోలు జారీ

పోలీస్ శాఖ చరిత్రలో మొదటిసారి

విధులు ముగిశాక అటెండెన్స్ రిజిస్టర్‌లో సంతకాలు చేయాలని ఆదేశాలు

అమరావతి

ఏపీలో పోలీస్ శాఖ ప్రతిష్టను పెంచేందుకు పోలీస్ బాస్ ద్వారకా తిరుమలరావు అనేక చర్యలు తీసుకుంటున్నారు రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సీనియర్ ఐపిఎస్ అధికారులపై చర్యలకు సిద్ధమవడంతో పోలీస్ శాఖలో ఐపీఎస్ వర్గాల్లో విస్తృతంగా చర్చ జరుగుతుంది గతంలో ఎన్నడూ లేని విధంగా సీనియర్ ఐపీఎస్ అధికారులకు రాష్ట్ర డిజిపి మెమోలు జారీ చేయడంతో రాజకీయ వర్గాల్లో విస్తృత చర్చ జరుగుతుంది రాష్ట్రవ్యాప్తంగా ఎటు చూసినా రాష్ట్ర డిజిపి తీసుకున్న నిర్ణయంపై ఉద్యోగ వర్గాల్లో చర్చ మొదలైంది రాబోవు రోజుల్లో డిజిపి మరిన్ని కఠిన నిర్ణయాలు తీసుకునేందుకు రంగం సిద్ధమవుతోంది ఆంధ్రప్రదేశ్ డీజీపీ ద్వారకా తిరుమల రావు బుధవారం సంచలన నిర్ణయం తీసుకున్నారు. వెయిటింగ్‌లో ఉన్న ఐపీఎస్ అధికారులు రోజూ హెడ్ క్వార్టర్లలో రిపోర్టు చేయాలని డీజీపీ ఆదేశించారు. వెయిటింగ్‌లో ఉంటూ హెడ్‌క్వార్టర్‌లో అందుబాటులో లేని ప్రస్తుతం వెయిటింగ్‌లో ఉన్న డీజీ ర్యాంకు అధికారులు పీఎస్సార్ ఆంజనేయులు, సునీల్ కుమార్ సహా

- మిగతా3లో



16న సీఎం చంద్రబాబు ప్రజాదర్బార్

ప్రజల నుంచి స్వయంగా వినతులు తీసుకోనున్న సీఎం

అమరావతి

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 16న ప్రజా దర్బార్ నిర్వహించనున్నారు. పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో ప్రజల నుంచి సీఎం స్వయంగా వినతులు తీసుకోనున్నారు. 17వ తేదీ ప్రజాదర్బార్ నిర్వహించాలని తొలుత నిర్ణయించినా షెడ్యూల్ మార్పు కారణంగా శుక్రవారమే పార్టీ కార్యాలయానికి చంద్రబాబు రానున్నారు. శుక్రవారం ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నందున శనివారం సీఎం అందుబాటులో ఉండరని పార్టీ కార్యాలయ కార్యదర్శి అశోక్‌బాబు తెలిపారు.

నారా భువనేశ్వరి ఒక కోటి విరాళం అన్న క్యాంటీన్లకు

రూ.5లకే కడుపునింపే అన్నక్యాంటీన్ల పున:ప్రారంభం మహోన్నత కార్యక్రమం : నారా భువనేశ్వరి

అమరావతి ఆగస్టు 14: రాష్ట్రంలో రేపటి నుండి ప్రారంభం కానున్న అన్నక్యాంటీన్లకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరి విరాళం అందించారు. ఎన్టీఆర్ ట్రస్ట్ తరపున రూ.1 కోటి విరాళాన్ని ప్రభుత్వానికి అందించారు. ఈ మేరకు కోటి రూపాయల చెక్కున ఉండవల్లి నివాసంలో మున్సిపల్ శాఖా మంత్రి పొంగూరు నారాయణకు అందించారు. పేదల కడుపునింపేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న అన్నక్యాంటీన్లు ఎంతో గొప్ప కార్యక్రమం అని ఈ సందర్భంగా భువనేశ్వరి అన్నారు. పేదవాడికి కూడు, గూడు, గుడ్డ అనేది స్వర్గీయ ఎన్టీఆర్ నినాదమని ఆమె గుర్తు చేశారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో పేదల ఆకలి తీర్చడానికి తలపెట్టిన ఈ కార్యక్రమానికి తన వంతు మద్ధతుగా ఉండాలనే ఉద్దేశ్యంతో విరాళం అందించినట్లు పేర్కొన్నారు. రూ.5 లకే కడుపు నింపడం అనేది ఎంతో గొప్ప కార్యక్రమం అని, పేదలకు, రోజు కూలీలకు, కార్మికులకు ఈ అన్న క్యాంటీన్లు ఎంతో ఉపయోగపడతాయని భువనేశ్వరి అభిప్రాయపడ్డారు. పేదల జీవన ప్రమాణాలు పెరిగేలా సంక్షేమ పథకాలు అందిస్తున్న ప్రభుత్వానికి భువనేశ్వరి ధన్యవాదాలు, అభినందనలు తెలిపారు. ఎన్ని సంక్షేమ పథకాలున్నా పేదల కడుపు నింపే అన్నక్యాంటీన్ లాంటి కార్యక్రమం మహోన్నతమైనది అన్నారు. పేదల సేవలో మరిన్ని మంచి కార్యక్రమాలు ప్రభుత్వం చేపట్టాలని భువనేశ్వరి ఆకాంక్షించారు.

ANNA CANTEENS
ONE CRORE RUPEES ONLY
1,00,00,000/-

హజ్ యాత్ర ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభం

(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఆగస్టు 14)

2025 సంవత్సరం హజ్ యాత్రకు వెళ్ళదలచిన వారిని ఉచిత ఆన్లైన్ దరఖాస్తు, సలహా, సంప్రదింపులు చేయాలని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మైనార్టీ విభాగం సూచనల మేరకు ఒంగోలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ రసూల్ మహమ్మద్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. హజ్ కమిటీ ఇండియా వారి ఆదేశాల మేరకు ఈ నెల 13వ తేదీ నుండి సెప్టంబర్ 9వ తేదీ వరకు ఆన్లైన్ దరఖాస్తులు చేసుకోవచ్చున్నారు. ఈ సంవత్సరం హజ్ యాత్రకు వెళ్లే యాత్రికులకు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మంచి శిక్షణా కార్యక్రమాలు, సూచనలు, సలహాలు, హజ్ యాత్రకు కావలసిన సదుపాయాలన్ని ప్రకాశం జిల్లా హజ్ సొసైటీ, ఒంగోలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనార్టీ విభాగం అందిస్తుందని ఆయన తెలిపారు. ప్రకాశం జిల్లా నుండి వెళ్లే 2025 హజ్ యాత్రికులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర మైనార్టీ విభాగం అధ్యక్షులు మౌలానా ముస్తాక్ అహ్మద్, మైనార్టీ మంత్రి ఎండి ఫరూక్, శాసనామండలి మాజీ ఛైర్మన్ ఎంఏ షరీఫ్‌ల సూచనల మేరకు తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో మంచి సేవలు అందిస్తామని ఆయన భరోసా ఇచ్చారు. హజ్ యాత్రకు వెళ్ళవలసిన వారు షేక్ రసూల్ మహమ్మద్‌బీ 9849110394, హాజీ షేక్ మొహమ్మద్ హుస్సేన్ ప్రకాశం జిల్లా హజ్ సొసైటీ అధ్యక్షులు 9440252387, హాజీ షేక్ మహబూబ్ బాషా 8555808533 నెంబర్లను సంప్రదించాలని ఆయన ఆ ప్రకటనలో కోరారు.

వైసీపీ ముఖ్య నేత అరెస్ట్‌కు రంగం సిద్ధం.నేడే!?

వైసీపీ ముఖ్య నేతలకు కేసులతో బిగుస్తున్న ఉచ్చు?

వరుస విచారణలలో పోలీసు వర్గాలు నిమగ్నం?

జగన్ ఇక అధికారంలోకి రాడు: షర్మిల

జగన్ పై ధ్వజమెత్తిన షర్మిల

మళ్లీ అధికారంలోకి వచ్చి మోసం చేయడానికా? అంటూ ఆగ్రహం

వైసీపీ విశ్వసనీయత కోల్పోయిన పార్టీ అంటూ విమర్శలు

అమరావతి

ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తాజా రాజకీయ అంశాలపై స్పందించారు. జగన్ మళ్లీ అధికారంలోకి ఎందుకు రావాలి? మళ్లీ రూ.10 లక్షల కోట్లు అప్పుచేయడానికి అధికారంలోకి రావాలా? అని విమర్శించారు. "ఎందుకు రావాలి మళ్లీ అధికారంలోకి? రాష్ట్రాన్ని అప్పులపాలు చేయడమే కాకుండా, రుషికొండ ప్యాలెస్ లు కట్టుకోవడానికి అధికారంలోకి రావాలా? రాజశేఖర్ రెడ్డి గారు చేపట్టిన జలయజ్ఞం ప్రాజెక్టులకు మరమ్మతులు కూడా చేయలేదు... గేట్లు కూడా తేలుతున్న పరిస్థితి చూడ్డానికి మీరు మళ్లీ అధికారంలోకి రావాలా? రాజశేఖర్ రెడ్డి

- మిగతా3లో

చట్ట పరిధిలోని అంశాలను వెంటనే పరిష్కరించండి



సమస్యల పరిష్కారం కోసం "ప్రజాదర్బార్"

- : రాష్ట్ర ఆర్థిక , ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్

- : అనంతపురం ఆర్.అండ్.బి అతిథి గృహంలో "ప్రజాదర్బార్" కార్యక్రమాన్ని నిర్వహించిన మంత్రి

అనంతపురం, ఆగస్టు 14 : అనంతపురం జిల్లా ప్రజల నుంచి ప్రజాదర్బార్ కు వచ్చే ఫిర్యాదులను చట్టం పరిధిలోని అంశాలను వెంటనే పరిష్కరించాలని ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అధికారులకు ఆదేశించారురాష్ట్ర ఆర్థిక %ఁ% ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ "ప్రజాదర్బార్" కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారం అనంతపురం నగరంలోని ఆర్.అండ్.బి అతిథి గృహంలో ప్రజాదర్బార్ కార్యక్రమంలో భాగంగా మంత్రి పయ్యావుల కేశవ్ ప్రజలు, నాయకుల నుంచి అర్జీలను స్వీకరించడం జరిగింది. ఇందులో భాగంగా ప్రజల సమస్యలను మంత్రి క్షుణ్ణంగా అడిగి తెలుసుకోవడం జరిగింది. సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని ప్రజలకు మంత్రి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, , తదితరులు పాల్గొన్నారు.

- ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. సమస్యల పరిష్కారం కోసం "ప్రజాదర్బార్" కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. తక్షణమే సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఓ ప్రభాకర్ రావు, హార్టికల్చర్ డిడి నరసింహారావు, ఏపీఎమ్ఐపి పిడి రఘునాథరెడ్డి, ఏడి ఫిరోజ్ ఖాన్ వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

యువత స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తిని అందుకోవాలి

ఐఓసీ స్వాతంత్ర దినోత్సవ కార్యక్రమంలో వక్తల పిలుపు

విజయవాడ, ఆగస్టు 14: నగరంలోని బందరు రోడ్డులో గల ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ వారి, పైలెట్ సర్వీస్ స్టేషన్ పెట్రోలు బంకులో స్వాతంత్ర్య సమరయోధుల భవన నిర్వాహకులు సర్వోదయ ట్రస్ట్ కార్యదర్శి, సీనియర్ సిటీజన్స్ యన్.టి.ఆర్. జిల్లా, అధ్యక్షులు మోతుకూరి.వెంకటేశ్వరరావు జాతీయ పతాక ఆవిష్కరణ చేసి స్వాతంత్ర్యానంతర పరిణామాలను వివరించారు. అనంతరం ఎక్స్ సర్వీస్మెన్ రాష్ట్ర అధ్యక్షులు సి.బి.జి.బాబు బాపూజీ విగ్రహాన్ని పుష్పమాలతో ఆలకరించి నేటి ఈ కార్యక్రమానికి రావటం, ఈ చిత్ర పదర్శన ఎంతో ఆనందాన్ని కలిగించినదన్నారు. సీనియర్ పాత్రికేయులు నిమ్మరాజు చలపతిరావు మాట్లాడుతూ ఆగష్టు- 1947 నాటి ఛాయ చిత్ర ప్రదర్శన ఎంతో అద్భుతముగా ఉన్నదని నేటి యువత మరీ ముఖ్యముగా నగరములోని విద్యార్థిని, విద్యార్థులు తప్పక చూసి స్వాతంత్రోద్యమ స్ఫూర్తిని అందుకోవాలన్నారు. సీనియర్ సిటీజన్స్ యన్.టి.ఆర్. జిల్లా, కార్యదర్శి వేమూరి బాబురావు ప్రసంగిస్తూ బ్రిటీష్ కాలం నాటి లేఖలు వారి ఫోటోలను సంతకాలతో కూడిన పెద్ద పెద్ద బోర్డులను అమర్చటం ఎంతో అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమములో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ డివిజనల్ రిటైల్ హెడ్ అనిల్ కుమార్ యన్.టి.ఆర్.జిల్లా, సేల్స్ అధికారి కొమ్మెజు వరప్రసాద్ గారు పాల్గొని అతిథులకు, విశిష్ట అతిధులకు మెమెంటోలు, దుశ్శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా యం.వి.వి. సత్యనారాయణ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ వారి చొరవ, సహాయ సహకారాలు అభినందనీయమన్నారు. పైలెట్ సర్వీస్ స్టేషన్ మేనేజర్ కె. వెంకటప్పయ్య ఆహుతులందరికి అల్పాహారం, తేనీరును ఏర్పాటు చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తూ సమాజానికి ఉపయోగపడే ఇలాంటి కార్యక్రమాలను ప్రతి సందర్భములోను తాము వినయోగదారులతో ఎల్లప్పుడు పంచుకుంటూనే ఉన్నామని అందుకు ప్రతి వినయోదారుని సహాకారాన్ని ఎన్నడూ మరువలేమని అన్నారు. మునుముందు తాము చేపట్టే మంచి కార్యక్రమాలకు అందరూ సహకరించాలని వెంకటప్పయ్య తన పత్రికా ప్రకటనలో కోరారు.

హర్ ఘర్ తిరంగా కార్యక్రమం విజయవంతం!



ధర్మవరం ఆగస్టు 14: ధర్మవరం పట్టణం నందు రాష్ట్ర వైద్య, ఆరోగ్య,శాఖ మంత్రి వై.సత్యకుమార్ పిలుపు మేరకు గత వారం రోజులుగా అగస్టు 15 వరకు హర్ షూర్ తిరంగా కార్యక్రమం క్రింద ఇంటింటా మన జాతీయ జెండా పంపిణీ కార్యక్రమము మరియూ ప్రచారం చేశామని బీజేపీ చేనేత నాయకులు గిర్రాజు నగేష్ తెలిపారు. ఈ కార్యక్రమం ధర్మవరం బీజేపీ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమం లో ఇంకా కోటంరవి, గిర్రాజు ప్రసాద్, కోటం ఆనంద్, గూడూరు వెంకటేష్,కోటం బాబు,గిర్రాజు జగ్గు, గిర్రాజు తిమ్మరాజు, పసుపులేటి సురేష్, గిర్రాజు రఘు,గుడిబండ శ్యామ్,గుడిబండ సురేష్,ల్.ఆర్.రాము, నలగొండ్ల హరి, పి.బాలాజీ,కొత్తపేట రవి బృందం తదితరులు పాల్గొన్నారు.

జాతీయ నాయకులు విగ్రహాలు వద్ద రాజకీయ ఫ్లెక్సీ లు తొలగించాలి

- ఎం.బి.సి సంఘం

కోనసీమ జిల్లా రిపోర్టర్ ఆగస్టు 14: జాతీయ నాయకుల విగ్రహాలు వద్ద రాజకీయ నాయకులు ఫ్లెక్సీ లు పెట్టి వారి గౌరవానికి భంగం కలిగిస్తున్నారని నియోజకవర్గం ఎం.బి.సి సంఘం అధ్యక్షుడు యాట్ల నాగేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు,నాయకులు స్పందించి తక్షణం మసీదు సెంటర్ లో ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే దంపతులు విగ్రహాలు వద్ద ఉన్న ఫ్లెక్సీలు తొలగించాలని పత్రికా ముఖంగా తెలియజేసారు

శరవేగంగా తుంగభద్ర డ్యాం గేటు పునరుద్ధరణ పనులు

- : రాష్ట్ర ఆర్థిక , ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్

అనంతపురం, ఆగస్టు 14 : శరవేగంగా తుంగభద్ర డ్యాం గేటు పునరుద్ధరణ పనులు జరుగుతున్నాయని రాష్ట్ర ఆర్థిక , ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. బుధవారం అనంతపురం నగరంలోని ఆర్.అండ్.బి అతిథి గృహంలో మంత్రి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ తుంగభద్ర డ్యాం19 గేటు కొట్టుకొనిపోయిన తర్వాత మంగళవారం నుండి పనులు వేగవంతం చేయడమైనదన్నారు. ఈ గేటు ప్రత్యామ్నాయ పనులలో భాగంగా చిన్న చిన్న గేట్లను తయారు చేయడం జరుగుతోందని, ఇందుకు మూడు గేట్లను తయారు చేసేందుకు మూడు కంపెనీలను కోరడమైనదని, పనులను శరవేగంగా మూడు కంపెనీలు పూర్తి చేయడం జరిగిందని తెలియజేశారు. ఈరోజు సాయంత్రానికి లేదా రేపు ఉదయం కల్లా మొదటి గేటు డెలివరీ చేయబడుతుందని, అయితే అంత లోపల చేయాల్సినటువంటి పనులన్నీ చేపడుతున్నారన్నారు. డ్యాం వద్ద దిగి పని చేసుకోవడానికి వీలుగా అక్కడ పారే నీటిలో కింద ఎటువంటి ఆధారం లేకుండా పనులు పూర్తి చేయాల్సిన అవసరం ఉన్నందున, ఈ పనులు చేయటానికి జిందాల్ కంపెనీ వారిని ఆశ్రయించగా, వారి వద్ద నుంచి రెండు క్రేన్లను పంపుటకు ఏర్పాట్లు చేస్తున్నారన్నారు. ఈ క్రేన్ల ద్వారా కిందకు దిగి, వెల్డింగ్ పనులు పూర్తి చేసేవిధంగా చూస్తున్నామని, భారతదేశంలోని మన ఇంజనీర్లు సాసోపేతమైన చర్యని చేపడుతున్నారని, ఇది తుంగభద్ర బోర్డు, అధికారులు నిర్ణయమన్నారు. ఒకవైపు 30 వేల క్యూసెక్కుల నీరు పారుతున్న తరుణంలో ఎటువంటి ఆధారం లేకుండా నీటిపై పనులు పూర్తి చేయడం జరుగుతుందని, ఈ రోజు సాయంత్రం గేట్లు, క్రేన్లు అందుబాటులో వచ్చే అవకాశం ఉందన్నారు. బుధవారం ఉదయం అధికారులు పూజలు చేసి పనులు ప్రారంభించి ఈ కార్యక్రమాలన్నింటికీ కూడా శ్రీకారం చుట్టడం జరిగిందని తెలిపారు. ఈ పనులన్నీ తప్పకుండా ఫలితాన్ని ఇస్తుందని, తద్వారా మన ప్రాంతాన్ని నీటి కొరత రాకుండా చూసుకోవడానికి అవకాశం ఉంటదని, ఎప్పటికప్పుడు అక్కడ జరుగు తున్నటువంటి డెవలప్మెంట్ మీతో పంచుకోవడం జరుగుతుందని మంత్రి తెలిపారు.

స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన దారపనేని

కనిగిరి ఆగస్టు 14 కనిగిరి నియోజకవర్గ ప్రజలకు కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ 78వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పర పాలకుల దాస్య శ్రుంఖలాల కింద భారతదేశం నలిగిపోతుంటే వందేమాతరం అనే విప్లవ నినాదంతో ఎందరో మహనీయుల బలిదానాలతో, ఎందరో త్యాగమూర్తుల ప్రాణత్యాగాలతో భారతదేశానికి 1947 ఆగస్టు 15వ తేదీ స్వాతంత్ర్యాన్ని ప్రకటించారన్నారు. దేశం పట్ల ప్రతి ఒక్కరూ భక్తి భావం కలిగేలా ప్రతి ఒక్కరూ ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలన్నారు. ఆ మహాత్ముల, ఆ మహనీయుల చరిత్రలు ఈ తరం వారికి తెలియజేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని దారపనేని చంద్రశేఖర్ పేర్కొన్నారు.

స్మశానానికి కొలతలు వేయించి హద్దులు ఏర్పాటు చేయించండి

-ఎమ్మెల్యే పరిటాల సునీతకు వినతి

రాప్తాడు, ఆగస్టు 14: నియోజకవర్గ కేంద్రం రాప్తాడు గ్రామంలో ఉన్న స్మశాన వాటిక

భూమిని కొలతలు వేయించి హద్దులు ఏర్పాటు చేయించాలని ఎమ్మెల్యే పరిటాల సునీతను రాప్తాడు సర్పంచ్ సాకే తిరుపాల్, కన్వీనర్ పంపు కొండప్ప కోరారు. ఈమేరకు రాప్తాడు ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం ఆమెకు వారు వినతి పత్రం అందజేశారు. గ్రామంలో జనాభా ఎక్కువగా ఉందని, ఎవరైనా మృతి చెందినప్పుడు మృతదేహాలను పూడ్చడానికి స్థలం లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రెవెన్యూ రికార్డుల్లో ఉన్న మేరకు స్మశాన వాటిక స్థలాన్ని కొలతలు వేయించి హద్దులు ఏర్పాటు చేయించి చుట్టూ కంచె వేయించాలని కోరారు.

రాప్తాడు సీఐగా టీవీ శ్రీహర్ష

రాప్తాడు, ఆగస్టు 14: నియోజకవర్గ కేంద్రం రాప్తాడు మండలంలో ఉన్న అప్ గ్రేడ్

పోలీసు స్టేషన్ సీఐగా టీవీ శ్రీహర్ష బాధ్యతలు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా గట్టి బందోబస్తు చర్యలు చేపడతామన్నారు. గ్రామాల్లో ఎవరైనా ప్రజలకు ఇబ్బందులు కలిగించేలా ప్రవర్తిస్తే చట్టపరంగా కఠినంగా వ్యవహరిస్తామన్నారు. సమస్యలు నెలకొన్న ప్రజలు ఎవరైనా స్టేషన్ కు వస్తే సామరస్యంగా విని పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.

మంత్రి పయ్యావుల కేశవ్ ను కలిసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ ఎస్పీ మురళీకృష్ణ

అనంతపురం ఆగస్టు 14: అనంతపురం ఆర్.అండ్.బి అతిథి గృహంలో బుధవారం

రాష్ట్ర ఆర్థిక , ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ గారిని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కెవి.మురళీకృష్ణ , అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ పాల్గొన్నారు.

ధర్మవరం లో నూతనముగా బృందావనం హెూటల్ ప్రారంభం

realme Shot on realme 7 Pro

ధర్మవరం ఆగస్టు 14: ధర్మవరం పట్టణం కళాజ్యోతి సర్కిల్ సమీపంలో నూతన ముగా బుధవారం బృందావనం హెూటల్ ప్రారంభించారు. స్థానిక చేనేత ప్రముఖులు ఎస్. చంద్ర శేఖర్ శ్రీ మతి చంద్ర కళ దంపతులు ఈ హెూటల్ ప్రారంభించిన అనంతరం ధర్మవరం ప్రజల కోసం రుచి కరమైన శాఖాహారం టిఫిన్, భోజనం సౌకర్యం ఏర్పాటు చేశామన్నారు. ఈ నూతన హెూటల్ ప్రారంభం సందర్భంగా మిత్రులు పలువురు చంద్ర శేఖర్, చంద్ర కళ దంపతులకు బాలచంద్ర, తిరుమలేష్ తదితరులు చేనేత మిత్రులు పలువురు శుభాకాంక్షలు తెలియజేసారు.

షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

ఊసరవెల్లులు

- మూడు నెలలు కూడా ఆగలేని స్థితిలో వైసీపీ నేతలు
- 2029లో తిరిగి వైసీపీ గూటికి చేరే విధంగా ఒప్పందం ?
- జనసేనలోకి బాలినేని వెళితే....
  గోడదూకిన వారి గతేమిటో?
- ఊసరవెల్లులతో వైసీపీకి పట్టిన గతే టీడీపీకి తప్పదు

(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, ఆగస్టు 14)

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాజకీయ పరిణామాలు చకచకా మారిపోతున్నాయి. గతంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీ ఫిరాయింపులు ఎలా జరిగాయో అదే విధంగా ప్రస్తుతం పార్టీల ఫిరాయింపులు జోరుగా జరుగుతున్నాయి. ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వానికి ఆకర్షితులు అవుతున్న వైసీపీ నాయకులు ఆ పార్టీకి గుడ్ బై చెప్పి తెలుగుదేశం, జనసేన, బీజేపీలో చేరడానికి సిద్ధమవుతున్నారు. ప్రకాశం జిల్లాలోని ఒంగోలు సిటీ కార్పొరేషన్ మేయర్ గంగాడ సుజాతతో సహా 12 మంది కార్పొరేటర్లు బుధవారం సామూహిక రాజీనామాలు చేయడం హాట్ టాపిక్ అయింది. గతంలో ఒంగోలులో చక్రం తిప్పిన వైసీపీకి చెందిన మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి ప్రస్తుతం సైలెంట్ అయిపోవడంతో వైసీపీ నాయకులు షాక్ అయ్యారు. ఇలాంటి పరిణామాల మధ్య వైసీపీకి చెందిన చాలా మంది నాయకులు ఆ పార్టీ నుంచి బయటకు వచ్చి ఇతర పార్టీలలో చేరడానికి ఆసక్తి చూపిస్తున్నారు. ఇదే సమయంలో ఒంగోలులో వైసీపీకి ఊహించని ఎదురుదెబ్బ తగిలింది. ఒంగోలు మేయర్ పీఠం వైసీపీ చేతిలో ఉంది. ఒంగోలు కార్పొరేషన్‌లో వైసీపీకి పూర్తి మెజార్టీ ఉంది. వైసీపీ మేయర్ గంగాడ సుజాతతో సహా ఆ పార్టీకి చెందిన 12 మంది కార్పొరేటర్లు ఆ పార్టీకి సామూహిక రాజీనామాలు చేశారు. ఒంగోలు ఎమ్మెల్యే, టిడిపి రాష్ట్ర ఉపాధ్యాక్షుడు దామచర్ల జనార్ధన్ సమక్షంలో ఒంగోలు మేయర్ గంగాడ సుజాతతో సహా ఆ పార్టీ కార్పొరేటర్లు తెలుగుదేశం పార్టీలో చేరారు. వైసీపీ తీరుతో విసిగిపోయి ఆ పార్టీకి రాజీనామాలు చేశామని ఒంగోలు మేయర్ గంగాడ సుజాతతో సహా వైసీపీ కార్పొరేటర్లు ఆరోపించారు. ఒంగోలులో ఒక్కసారిగా వైసీపీకి ఎదురు దెబ్బ తగలడంతో ఆ పార్టీ నాయకులు షాక్ అయ్యారు. ఒంగోలుతో పాటు పలుచోట్ల వైసీపీ నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి త్వరలో తెలుగుదేశం పార్టీలో చేరుతారని తెలిసింది. అయితే ఈ విషయంపై వైసీపీ నాయకులు ఎలా స్పందిస్తారో అని ఒంగోలు ప్రజలు ఆసక్తిగా ఎదారుచూస్తున్నారు.

వీరంతా ఊసరవెల్లులే

ఒంగోలు కార్పొరేషన్‌లో కార్పొరేట్లుగా గెలిచిన వారంతా ఊసరవెల్లులుగా మారారు. స్థాయి లేని, ఆర్థిక పరిపుష్టి లేని సాధారణ కార్యకర్తలను మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి కార్పొరేట్ అభ్యర్థులుగా వైసీపీ తరుపున గెలిపించుకున్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే కొందరు కార్పొరేట్‌ల ఇళ్లలో కనీసం కూర్చోడానికి కుర్చీ కూడా లేని పరిస్థితి ఉంది. అటువంటి వారికి అండగా నిలిచి వైసీపీ తరుపున గెలిపించుకొని అధికారాన్ని అప్పజెబితే వారంతా నిజాయితీగా ఉండాల్సింది పోయి లోప భూయిష్ట రాజకీయాలకు పాల్పడి టిడిపిలో చేరడం వారి దిగజారుడు తనానికి నిదర్శనంగా కనిపిస్తోంది.

మూడు నెలలు కూడా ఆగలేక

తాము పార్టీ మారతామన్న సంకేతాలు తెలుపుతున్న నేపథ్యంలో మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి వారందరిని అక్కున చేర్చుకొని మీకు అండగా ఉంటాను. మీ పై ఈగ వాలకుండా చూసుకుంటాను అంటూ భరోసా కల్పించారు. మూడు నెలల పాటు వేచి చూడడం మనకు మంచి రోజులు రానున్నాయి అని తెలిపారు. అయినా వారు బాలినేని శ్రీనివాసరెడ్డి మాట వినకుండా వారంతా ఒకరికి ఒకరు టిడిపి వాళ్లతో అండగా ఉంటూ పార్టీని ఫిరాయించడం ప్రారంభించారు. ఈ క్రమంలోనే ఏకంగా ఒకే రోజు 12 మంది వైసీపీకి చెందిన కార్పొరేటర్లు, కార్పొరేషన్ చైర్మన్ గంగాడ సుజాతతో సహా ఒంగోలు టిడిపి ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ సమక్షంలో పార్టీలో చేరారు. వారిని పార్టీలోకి ఆహ్వానిస్తూ కండువాలు కప్పారు.

2029లో తిరిగి వైసీపీ గూటికి

ప్రస్తుతం టిడిపిలో చేరుతున్న వైసీపీ కార్పొరేటర్లు అంతా తిరిగి 2029లో వైసీపీలోకి వచ్చేలా ఒప్పందం కుదుర్చుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఆ ప్రచారమే నిజమైతే మూడు నెలలు ఆగకుండా అంత తొందరగా టిడిపిలో చేరడంలో గల ఆంతర్యమేమిటని పలువురు చర్చించుకుంటున్నారు. కాగా ఒక్కో కార్పొరేటర్‌కు రూ. కోటి మేరకు వర్కులు ఇస్తామని టిడిపి నాయకులు ఆశ చూపడం మూలంగానే వైసీపీని వీడి టిడిపిలో చేరినట్లు ప్రచారం ఊపందుకుంది.

దీనికి తోడు ప్రస్తుత వైసీపీ కార్పొరేషన్ చైర్మన్‌గా ఉన్న గంగాడ సుజాత టిడిపి తీర్థం పుచ్చుకుంటే ఆమెనే పదవి ఉన్నంత కాలం కార్పొరేషన్ ఛైర్‌పర్సన్‌గా కొనసాగిస్తామని టిడిపి నాయకులు అభయం ఇచ్చినట్లు చర్చ జరుగుతుంది. ఈ క్రమంలోనే మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డికి వీర విధేయులుగా ఉన్నప్పటికీ గంగాడ సుజాత తన ఉనికి కాపాడుకునేందుకు గోడ దూకినట్లు ప్రచారం సాగుతోంది...

జనసేనలోకి బాలినేని వెళితే

జరిగిన ఎన్నికల్లో మాగుంట శ్రీనివాసులురెడ్డికి వైసీపీలో ఎంపి సీటు ఇవ్వకపోవడం, తాను చెప్పిన కొందరికి ఎమ్మెల్యే సీట్లు ఇవ్వకపోవడంతో తీవ్ర మనస్థాపం చెందిన మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి గత కొంత కాలంగా వైసీపీ అధినేతకు దూరంగా ఉంటున్న విషయం తెలిసిందే. అంతే కాకుండా తన కుమారుడు ప్రణీత్‌రెడ్డి రాజకీయ భవితవ్యం కోసం పార్టీని సైతం మారాలనే ఆలోచనలో ఉన్నట్లు వినిపిస్తోంది. అయితే ఈ పాటికే జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌తో బాలినేని శ్రీనివాసరెడ్డికి మంచి సంబంధాలు ఉన్న విషయం తెలియందికాదు. దీంతో వైసీపీలో తనకు ప్రాధాన్యత తగ్గిన నేపథ్యంలో జనసేన పార్టీలో చేరేందుకు సైతం మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. ఎన్నికలకు ముందు ఆయనను నేరుగా పవన్ కళ్యాణ్ పార్టీలోకి రావాలని ఆహ్వానించినట్లు ప్రచారం సాగింది. ఆ సమయంలోనే (తరువాయి 4లో...)

ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలి

జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్

సరైన పత్రాలు, నెంబర్ ప్లేట్స్ లేని, మాడిఫైడ్ సైలెన్సర్‌లు అమర్చిన పలు ద్విచక్ర వాహనాలు సీజ్

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, ఆగస్ట్ 14)

ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రత నియమాలను పాటించాలని జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ తెలిపారు. ప్రజల భద్రత, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ దృష్ట్యా తీసుకునే చర్యల్లో భాగంగా వాహనదారుల ట్రాఫిక్ ఉల్లంఘనలు జరగకుండా రోడ్డు భద్రతా (తరువాయి 4లో...)

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల పరేడ్ రిహార్సల్స్‌ను పరిశీలించిన జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్

78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, ఆగస్ట్ 14)

పోలీస్ పరేడ్ మైదానంలో ఆగస్టు 15న ఘనంగా జరిగే 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల భద్రత, బందోబస్తు, పోలీసుల కవాతు రిహార్సల్స్‌ను జిల్లా ఎస్పీ పరిశీలించారు. ఏఆర్ డిఎస్పీ చంద్ర శేఖర్ పెరేడ్ కమాండర్‌గా వ్యవహరిస్తూ పోలీస్ కవాతు రిహార్సల్స్ నిర్వహించారు. రిహార్సల్స్ లో భాగంగా ముందుగా సిబ్బంది నుంచి జిల్లా ఎస్పీ గౌరవ వందనం స్వీకరించి, జాతీయ పతాకం ఎగుర వేశారు. అనంతరం కవాతు (తరువాయి 4లో...)

సిబ్బంది ఉండరు.. వైద్యం అందదు

- స్థానికంగా ఉండని వైద్య సిబ్బంది
- ఆర్ఎంపీ డాక్టర్లను ఆశ్రయిస్తున్న రోగులు
- పుల్లలచెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పై అసహనం వ్యక్తం చేస్తున్న రోగులు

AYUSHMAN AROGYA MANDIR
AROGYAM PARAMAM DHANAM
ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇంచార్జ్, ఆగస్టు 14)

రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పేదవాడికి మెరుగైన వైద్యం అందించాలని వైద్య ఆరోగ్య రంగానికి పెద్దపీట వేసింది. వైద్య ఆరోగ్య కేంద్రాల్లో ఎక్కడ కూడా అసౌకర్యాలు లేకుండా సిబ్బంది కొరత లేకుండా సకల సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నా రోగులకు మాత్రమే పూర్తిస్థాయిలో వైద్యం అందడం లేదు. వైద్యో నారాయణ హరి అనేది మాటలకే పరిమితం తప్ప పుల్లల చెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అలాంటి ఊసే కనపడటం. వివరాల్లోకి వెళితే స్థానిక పుల్లల చెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది పనితీరు పై రోగులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఎప్పుడైనా వైద్యం కోసం ఆస్పత్రులకు వచ్చినప్పుడు సిబ్బంది ప్రవర్తన పరివాహకం మీద విస్తుపోతున్నారు. ఇక్కడ వైద్యం అనేది సకాలంలో అందకపోవడం వల్ల ఎక్కువగా స్థానికంగా నిత్యం అందుబాటులో ఉండే ఆర్ఎంపీ డాక్టర్లను ఆశ్రయిస్తున్నారు. ప్రభుత్వ హాస్పిటల్ లో వైద్యం, మందులు, వైద్యపరీక్షలు అన్ని ఉచితం. అయినప్పటికీ అక్కడ వైద్య సదుపాయాలు సరిగ్గా ఉండటం లేదని వచ్చిన రోగులు , డబ్బులు వెచ్చించి ఆర్ఎంపీ డాక్టర్లతో వైద్యం చేయించుకుంటున్నారు. ఇక్కడ పని చేసే సిబ్బంది సకాలంలో వైద్య సేవలు అందించకపోవడమే ఇందుకు నిదర్శనం. సిబ్బంది స్థానికంగా ఉండకపోవడం వల్ల సాయంత్రం అయ్యే సరికి బస్సులు ఉండవని ఇంటి ప్రయాణానికి వెతుకులాట (తరువాయి 4లో...)

ఆర్మేనియాలో శివనారాయణ మృతి

డబ్బులు డిమండ్ చేస్తున్న స్నేహితులు

(షణ్ముఖ వెలుగు, పెద్ద దోర్నాల, ఆగస్టు14)

బతుకుదెరువు కోసం ఆర్మేనియాకు వెళ్లిన ప్రకాశం జిల్లా యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెంది కనిపించాడు. కుమారుడి మృత దేహం కోసం వెళ్తే రూ.2 లక్షలు ఇస్తేనే డెడ్‌బాడీనీ చూపిస్తామని కుమారుడి స్నేహితులు అంటున్నారని మృతుడి తండ్రి ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ దారుణ ఘటన మంగళవారం వెలుగులోకి వచ్చింది. మృతుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం నియోజకవర్గంలోని పెద్ద దోర్నాల మండల పరిధిలోని హసానాబాద్ గ్రామంకు చెందిన చిన్న ఆవులయ్య, రాజేశ్వరి దంపతుల కుమారుడైన ఒంటేరు శివనారాయణ (31) బీటెక్ పూర్తి చేసి బెంగళూరులో సాఫ్‌వేర్‌గా ఉద్యోగం చేస్తుండేవాడు. యూరప్ లోని ఆర్మేనియాలో ఉద్యోగం రావడంతో 7 నెలల క్రితం అక్కడ ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో చేరాడు. అక్కడ పరిచయమైన ఇద్దరు స్నేహితులతో కలిసి ఉంటున్నట్లు15 రోజుల క్రితం తల్లిదండ్రులకు తెలిపాడు. ఈ నేపథ్యంలో స్నేహితులతో కలిసి ఆగస్టు 8వ తేదీన ఓ పార్టీకి వెళ్లాడు. పార్టీలో మిత్రులు తనకు ఓ బాటిల్లో నీరు ఇచ్చారని, అది తాగటం వల్ల వాంతులు, విరేచనాలు అవుతున్నాయని తల్లిదండ్రులకు ఫోన్‌లో తెలిపాడు. తాను ఆసుపత్రిలో చేరానని, అక్కడ చికిత్స తీసుకుంటున్నట్లు తండ్రి చిన్న ఆవులయ్యకు ఫోన్‌లో తెలిపాడు. ఈ క్రమంలో శనివారం తల్లిదండ్రులకు వైద్యశాలలో చికిత్స పొందుతున్న ఫొటోలు, వీడియోలను అతడి స్నేహితులు పంపించారు. అయితే ఏం జరిగిందో తెలియదుగానీ అదే రోజు శివనారాయణ చనిపో యాడంటూ అతడి స్నేహితులు సమాచారం అందించారు. దీంతో మృతుడి తల్లిదండ్రులు ఒక్కసారిగా బావురుమన్నారు. (తరువాయి 4లో...)

ఊసరవెల్లులు

పార్టీ మారి ఉంటే నేడు ఆయనకు మంత్రి పదవి దక్కేదని ఆయన సన్నిహితులు చెబుతున్నారు. ప్రస్తుతం డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ఇతర పార్టీ నేతలను ఎవరినీ పెద్దగా తమ పార్టీలోకి ఆహ్వానించడం లేదు. ఒక వేళ పవన్ కళ్యాణ్ పార్టీ తలుపు తెరిస్తే బాలినేని పార్టీ మారడం ఖాయమన్న చర్చ కూడా సాగుతోంది. అదే కనుక జరిగితే బాలినేని అనుయాయులుగా ఉంటూ ఆయన ఆర్థిక అండతో కార్పొరేటర్లుగా గెలిచి టీడీపీ తీర్థం పుచ్చుకున్న వారి పరిస్థితి ఏమిటన్నది వేయి డాలర్ల ప్రశ్నగా మిగిలింది. తిన్నింటి వాసాలు లెక్కబెట్టిన చందంగా కాకుండా కార్పొరేటర్లు బాలినేని శ్రీనివాసరెడ్డి వెంట నడిస్తే బాగుండేదన్న చర్చ బలంగా వినిపిస్తోంది. అలా కాకుండా బాలినేనికి ద్రోహహం చేసి పార్టీ ఫిరాయించడం సరైన పద్ధతి కాదని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఒక వేళ తిరిగి 2029 మళ్ళీ వైసీపీలోకి వచ్చే ఒప్పందం కనుక నిజమే అయితే వీరంతా రాజకీయ ......లు అని చెప్పడంలో ఏ మాత్రం సందేహం లేదు.

వైసీపీకి పట్టిన గతే టీడీపీకి

అవసరం లేకున్నా గత ఐదేళ్ల కాలంలో వైసీపీ నాయకులు టిడిపి నాయకులకు వల పన్ని తమ ఇష్టానుసారంగా పార్టీలో చేర్చుకున్నారు. అదే బాటలో ప్రస్తుతం టిడిపికి అవసరం లేకున్నా వైసీపీకి చెందిన వారిని టిడిపిలోకి చేర్చుకుంటూ తమ హవా సాగిస్తున్నారు. ప్రస్తుతం వైసీపీ కార్పొరేటర్లను టిడిపిలో చేర్చుకోవడం వల్ల ఆ పార్టీకి ఒరిగేదేమీ లేదు. దీనికి తోడు వారందరికి పార్టీలో తగిన ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంది. ప్రాధాన్యత దక్కకపోతే తిరిగి ఊసరవెల్లి రాజకీయాలు చేస్తారు కూడా. ఈ విధంగా గతంలో వైసీపీ చేసిన తప్పిదాలే ఆ పార్టీకి శాపంగా మారాయి. ఓటమికి కారణంగా నిలిచాయి. అదే తప్పులు టిడిపి వారు కూడా ప్రారంభించారన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా సామాన్య కార్యకర్తలకు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా అండగా నిలిచి కార్పొరేటర్లుగా, ఛైర్‌పర్సన్ గా గెలిపించుకున్న మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డిని కాదని ఆయన చేసిన మేలును మరచి చైర్మన్‌తో సహా కార్పొరేటర్లు టిడిపిలో చేరడం దురదృష్టకరమని పలువురు చర్చించుకుంటున్నారు. ఈ విషయంలో మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి మరి ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాల్సిందే.

నాడు ఏకవచనం....నేడు వినయ విధేయతలు

నాడు అధికారంలో ఉన్న సమయంలో ఇప్పుడు టీడీపీలో చేరిన ఛైర్ పర్సన్ నుంచి ప్రతి ఒక్క కార్పొరేటర్ వరకు ప్రస్తుత ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌ను ఏకవచనంతో మాట్లాడి అంతు చూస్తామని సవాళ్ళు విసిరినవారు ఉన్నారు. నేడు వీరంతా ఆ మాటలన్నింటిని పక్కన పెట్టి తామేమీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌ను పల్లెత్తుమాట కూడా అనలేదు అన్నట్లుగా వీర వినయ విధేయతలు చూపించడం పట్ల ప్రజలు ఈసరించుకుంటున్నారు. ఊసరవెల్లి మించి వీరు రాజకీయాలు చేస్తుంటే ఆ ఊసరవెల్లి కూడా సిగ్గుపడుతుందని చెబుతున్నారు. ఇదే క్రమంలో గడిచిన వైసీపీ ప్రభుత్వంలో, ఎన్నికల సమయంలో కూడా దామచర్ల అంతు చూస్తామని ఆయన వాహనం పైన కూడా దాడికి దిగిన సంఘటనలన్నింటిని తాము చేయలేదన్నట్లుగా నేడు దామచర్ల జనార్ధన్ పంచన చేరడం నేటి రాజకీయాలు ఏ స్థాయిలో ఉన్నాయో అర్థం అవుతుంది.... గడిచిన ఐదేళ్ళలో ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ కోసం ప్రాణాలను ఫణంగా పెట్టి ఆయన మీద ఈగ వాలనీయకుండా కాపాడుకుంటూ వచ్చిన నాయకులు, కార్యకర్తల పరిస్థితి ఏమవుతుందోనన్న ఆందోళన ఆ పార్టీ నేతల్లో స్పష్టంగా కనిపిస్తోంది. వాస్తవానికి ఈ చేరికలు వైసీపీ షాక్ కాదు....కాలగమణంలో టీడీపీ షాక్ తగిలే పరిస్థితి కనిపిస్తోంది. మరి ఈ చేరికలను ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ ఏ విధంగా అధిగమిస్తారో వేచి చూడాల్సిందే....!

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల పరేడ్ రిహార్సల్స్‌ను పరిశీలించిన జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్

పరిశీలన వాహనంలో వెళ్లి సాయుధ పోలీసు బలగాల పరేడ్ ప్రదర్శన పరిశీలించి కవాతును నిర్వహించడంలో కొన్ని సూచనలు, మెళుకువలు సూచించారు. రేపు మరింత ఉత్సాహంగా కవాతు ప్రదర్శన చేయాలని సూచించారు. స్వాతంత్ర్య దినోత్సవం నాడు వేడుకలకు హాజరయ్యే ముఖ్యఅతిథులు, ప్రజానీకానికి దేశ ఉన్నతిని చాటేలా పోలీస్ పరేడ్ సాగాలన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ రోజున జాతీయ పతాక ఆవిష్కరణ, పోలీస్ కవాతు, శకటాల ప్రదర్శన, తదితర వేడుకలకు విచ్చేయనున్న స్వాతంత్ర్య సమర యోధుల కుటుంబాలు, ఉన్నతాధికారులు, ప్రజలకు కల్పించాల్సిన భద్రతలో ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. పోలీస్ సిబ్బంది సంక్షేమానికి అన్ని ముందస్తు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ (క్రైమ్) శ్రీధర్ రావు, ఏఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, ఆర్ఐలు రమేష్ కృష్ణన్,రమణా రెడ్డి, సీతారామిరెడ్డి, ఆర్ఎస్సైలు, సిబ్బంది ఉన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలి

నియమాలను పాటించేలా చూడటమే లక్ష్యంగా ప్రకాశం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఒంగోలు నగర పరిధిలో పలు ప్రధాన ఏరియాలతోపాటు ముఖ్య కూడళ్ల వద్ద పోలీస్ అధికారులు, సిబ్బంది బుధవారం ట్రాఫిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పై స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. ఈ స్పెషల్ డ్రైవ్ జరుగుతున్న సమయంలో జిల్లా ఎస్పీ కొత్తపట్నం బస్టాండ్ సెంటర్, చర్చి సెంటర్ ప్రాంతాల్లో స్వయంగా పర్యటించి ఎన్‌ఫోర్స్‌మెంట్ తీరును ప్రత్యేక్షంగా పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు తెలియజేసారు. 60 అడుగుల రోడ్డు వద్ద ప్రజలతో నేరుగా మాట్లాడి ట్రాఫిక్ సమస్యల గురించి తెలుసుకున్నారు. ఈ స్పెషల్ డ్రైవ్ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, ఉల్లంఘనలు, ట్రాఫిక్ రూల్స్ మరియు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన, స్వాతంత్య దినోత్సవ వేడుకల భద్రతా దృష్ట్యా ఒంగోలు పట్టణంలో సుమారు 350 మంది పోలీసు సిబ్బంది (ముగ్గురు అడిషనల్ ఎస్పీలు, ముగ్గురు డిఎస్పీలు, 10 మంది సీఐలు, 30 మంది ఎస్సైలు మరియు సిబ్బంది) తో 2 షిఫ్టులలో సరైన లైసెన్స్/రిజిస్ట్రేషన్/ పత్రాలు లేనివి 300 ద్విచక్రవాహనాలను తనిఖీలు చేసారు. మాడిఫైడ్ సైలెన్సర్లు వాడుతున్న150 బైక్స్ సీజ్ చేశామని తెలిపారు. ఇన్సూరెన్సు, నంబర్ ప్లేట్లు లేని, ఇర్రెగ్యులర్ నంబర్ ప్లేట్లు ఉన్న 100 బైకులు స్వాధీనంలో ఉన్నాయని వాటికి సరైన పత్రాలు చూపిస్తే రిలీజ్ చేస్తామని తెలిపారు. ఇలాంటి డ్రైవ్స్ తరచూ నిర్వహిస్తామని, త్రిబుల్ రైడింగ్, డ్రైవింగ్ లైసెన్స్ నెంబర్ ప్లేట్స్ లేని వాహనాలు, ఓవర్ స్పీడ్ గా వెళ్తున్న మాడిఫైడ్ సైలెన్సర్లు ఉన్న ద్విచక్ర వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్ ఇతర ధ్రువపత్రాలు కలిగి ఉండాలని, నెంబర్ ప్లేట్లు ట్రాఫిక్ నిబంధనల ప్రకారం ఉండేలా చూచుకోవాల్సిన బాధ్యత వాహనదారులపైన ఉందన్నారు. భయంకరమైన సౌండ్స్ వచ్చే మాడిఫైడ్ సైలెన్సర్లు, సైరన్స్ అమర్చి ఇతర వాహనదారులు, మహిళలు, చిన్న పిల్లలకు భయాందోళనలు గురిచేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. త్వరలో నగరంలోని ఆటో డ్రైవర్స్, ఆర్టీసీ, వాహనదారులు మరియు ప్రజలతో సమావేశం నిర్వహిస్తామని, నగరంలో ఎలాంటి అంతరాయం లేని ట్రాఫిక్ వాతావరణం కల్పించేలా ప్రణాళికబద్ధ చర్యలు తీసుకుంటామని, దానికి అందరూ సహకరించాలని కోరారు. ఎస్పీ వెంట ఆడిషన్ ఎస్పీ (అడ్మిన్) కె నాగేశ్వరరావు, ట్రాఫిక్ సీఐ వై పాండురంగారావు, సిఐలు, ఎస్ఐలు, సిబ్బంది ఉన్నారు.

చాకిచర్ల గ్రంథాలయ బుక్ డిపాజిట్ సెంటర్‌ను తనిఖీ చేసిన జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 14) మండలంలో బుధవారం శాఖ గ్రంధాలయాన్ని ప్రకాశం జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి కాసు.ఆదిలక్ష్మి పొన్నలూరు శాఖా గ్రంథాలయాన్ని 2023 - 24 సంవత్సరానికి సంబంధించిన వార్షిక తనిఖీ నిర్వహించారు. గ్రంధాలయంలో పరిపాలనా సంబంధమైన విషయాలు సూచించారు. అనంతరం ఉలవపాడు శాఖా గ్రంధాల యానికి అనుబంధంగా పనిచేస్తున్న చాకిచర్ల బుక్ డిపాజిట్ సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. అందులో పనిచేస్తున్న వారికి చాలా సలహాలు, సూచనలు జారీచేస్తూ బుక్ డిపాజిట్ సెంటర్ పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు.

ఆంధ్ర ప్రగతి బ్యాంకు ఆధ్వర్యంలో విద్యార్థినిలకు బహుమతులు

(షణ్ముఖ వెలుగు, అర్థవీడు, ఆగస్టు 14)

78వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో అర్థవీడు కస్తూరిభా పాఠశాల్లో యస్ ఏ రైటింగ్ ఎల్ కుషన్ పరీక్ష నిర్వహించారు. ప్రతిభ కనపర్చిన విద్యార్థిని లకు ఆంధ్రప్రగతి బ్యాంకు మేనేజర్ భద్రీనాద్,కస్తూరిభ ప్రిన్సిపాల్ మాలతీ ఆధ్వర్యంలో ఎనిమిది మంది విద్యార్థినిలకు బహుమతులు అందచేశారు. అంతే కాకుండా తమ బ్యాంకు ఆధ్వర్యంలో బీటెక్, ఎంసెట్ విద్యార్థులకు ఎడ్యుకేషన్ లోన్ సదుపాయం ఉన్నట్లు మేనేజర్ తెలిపారు. ఈకార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ మణికంఠ,ఫీల్డ్ ఆఫీసర్ ఆసిస్,కార్తీక్, శ్రీకాంత్ బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

సిబ్బంది ఉండరు.. వైద్యం అందదు

మొదలవుతుంది. ముందుగా ఇంటికి వెళ్ళాలనే తాపత్రయంతో ఎవరికి వారే యమునా తీరే అన్న చందనంగా డ్యూటీకి రావాల్సిన సిబ్బంది రాకముందే ఇంటికి పయనం అవుతున్నారు. ఇందుకు నిదర్శనమే బుధవారము ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పేరుకే ఇద్దరు వైద్యాధికారులు.రోగులు వచ్చే సమయానికి ఆరోగ్య కేంద్రంలో ఒక్కరు కూడా అందుబాటులో లేరు..మధ్యాహ్నం 12గంట దాటిన డాక్టర్‌లు అందుబాటులో లేకపోవటంతో వచ్చిన రోగులు చేసేది ఏమీ లేక నర్సులు ఇచ్చిన మందులతో వెనుదిరిగారు. పొరపాటున పురిటి నొప్పులతో హాస్పటల్ కి వచ్చిన గర్భిణి స్త్రీలు వైద్యుల కోసం ఎదురు చూసి చూసి చేసేదేమీలేక 108 సహాయంతో యర్రగొండపాలెం హాస్పిటల్ వెళ్ళాల్సి వస్తుందని ప్రజలు వాపోతున్నారు. ఆ సమయంలో ఏదైనా జరగరానిది జరిగితే ఉంటే ఎవరు బాధ్యత వహిస్తారని బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే చాల సందర్భాల్లో ఇలా జరిగిందని వారు వాపోయారు. పేరుకే ఆరోగ్య కేంద్రం తప్ప ఇక్కడ సిబ్బంది సక్రమంగా విధులు నిర్వహించడం లేదని, ఇక్కడ సిబ్బంది నిర్లక్ష్య వైఖరితో ప్రజల ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఉందని చెప్పుకొచ్చారు. సంబంధిత అధికారులు స్పందించి వైద్య ఆరోగ్య సిబ్బంది స్థానికంగా ఉండి ఆరోగ్యకేంద్రానికి వచ్చే ప్రజలకు సేవలు అందించే విధంగా సంబంధిత స్పందించి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

ఆర్మేనియాలో శివనారాయణ మృతి

చనిపోయిన తమ కుమారుడిని చూపించాలని చిన్న ఆవులయ్య కోరగా, రూ.2 లక్షల పంపితే వీడియో కాల్ ద్వారా మృతదేహాన్ని చూపిస్తాం, రూ.10 లక్షలు పంపితే మృతదేహాన్ని ఇండియాకు తీసుకొస్తామని శివనారాయణ స్నేహితులు చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పైగా ఈ సమాచారం ఇచ్చినప్పటి నుంచి వారి సెల్‌ఫోన్లు కూడా స్విచ్ఛాఫ్ కావడంతో ఏం చేయాలో అర్థంకాక దిక్కుతోచని స్థితిలో మృతుడి తల్లిదండ్రులు విలపిస్తున్నారు. అంతేకాకుండా శివనారాయణ అకౌంట్‌లో ఉన్న రూ. 10 లక్షలు కూడా స్నేహితులు డ్రా చేసుకున్నట్లు ఆయన ఆరోపించారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని తమ కుమారుడి మృతదేహాన్ని అప్పగించేలా చర్యలు తీసుకోవాలని వేడుకుంటున్నారు.

డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం పథకం

తనిఖీ చేసిన విద్య కమిటీ సభ్యులు

(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 14)

స్థానిక బాలుర ప్రభుత్వ పాఠశాలలో బుధవారం మధ్యాహ్న భోజన పథకం విద్యార్థులకు అందిస్తున్న ఆహారం గురించి జీబీహెచ్ఎస్ విద్య కమిటీ సభ్యులు పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందుతుందా లేదా అని వాకబు చేసి భోజనం రుచి చూసి సంతృప్తి చెందారు. విద్యార్థుల ఆహారం విషయంలో రాజీ పడేది లేదని, సక్రమంగా మెనూ ప్రకారం రుచికరమైన భోజనం అందించాలని కోరారు. అనంతరం స్కూల్లోని టాయిలెట్, ఆర్వో వాటర్ ప్లాంట్, బాలికల ప్లే గ్రౌండ్ సమస్యలను హెడ్ మిస్ట్రెస్, ఉపాధ్యాయులు కమిటీ సభ్యుల దృష్టికి తీసుకువెళ్లారు. మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సమస్యలని వీలైనంత త్వరలో పరిష్కరించుతామని హామీ ఇచ్చారు. ఈ తనిఖీలో విద్యాకమిటీ చైర్మన్ గుర్రాల నీలోఫర్ రహిమాన్, కొమ్ము సునీత, కోఆప్షన్ సభ్యులు మీగడ ఓబుల్‌రెడ్డి, ముల్లా రబ్బాని, ముల్లా గౌస్ బాషా (పండు), కాటూరి నారాయణ ప్రతాప్ (చినబాబు), ముల్లా గౌస్ బాషా (బుచ్చి బాబు), పాఠశాల హెచ్ఎం కరీమున్ బీబీ, ఉపాధ్యాయులు బివి రెడ్డి, ముల్లా జఫ్ఫార్, తదితరులు పాల్గొన్నారు.

సీసీ డ్రైన్ పనులకు శంకుస్థాపన నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

ఈ డ్రైన్ రావడం మాగుంట లేఔట్, గోమతి నగర్‌కి ఓ వరం

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 14)

నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 19వ డివిజన్, గోమతి నగర్‌లో సుమారు రూ.35 లక్షల రూపాయల నిధులతో సీసీ డ్రైన్ పనులకు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, శంకుస్థాపన చేసారు. నగర డిప్యూటీ మేయర్ పోలుబోయిన రూప్ కుమార్ యాదవ్, స్థానిక కార్పొరేటర్ మారంరెడ్డి జ్యోతి ప్రియ , డివిజన్ ఇంఛార్జి నూకరాజు మదన్ కుమార్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొన్నారు. చిన్నపాటి వర్షానికి మునిగిపోయే మాగుంట లేఔట్‌కి ఈ డ్రైన్ రావడం ఓ వరమన్నారు.. డ్రైన్ సౌకర్యం లేక చిన్నపాటి వర్షానికి జలమయమయ్యే పరిస్థితి మాగుంట లేఔట్ అని ఈ డ్రైన్ నిర్మాణం జరిగితే చిన్నపాటి వర్షాలు వచ్చినా, భారీ వర్షాలు వచ్చినా కూడా మాగుంట లేఔట్, గోమతి నగర్ జలమయమయ్యే పరిస్థితి రాదని తెలిపారు. నేను వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీకి దూరంగా జరిగిన తరువాత ఆ నాడు వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ నాయకులు డ్రైన్ పూర్తి చేస్తామని ఒకసారి కాదు రెండు సార్లు టెంకాయలు కొట్టారు. టెంకాయ మాత్రం కొట్టారు కానీ పని మాత్రం మొదలు కాలేదని గుర్తు చేశారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇన్చార్జి నెల్లూరు మురళి, సుధాకర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, డాక్టర్ జయచంద్ర, నరసా రెడ్డి, బొప్పన ప్రసాద్, డిష్ రమేష్, లీలా మోహన్ రెడ్డి, జానా శివయ్య, కాయల మధు, కోరేం వెంకటేశ్వర్లు, రమేష్, కోరేం ప్రవీణ్, కిరణ్, కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

నేడు 100 అడుగుల జాతీయ జెండా ఆవిష్కరణ

(షణ్ముఖ వెలుగు, కావలి, ఆగస్టు 14)

100 అడుగుల ఎత్తులో కావలి పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద అన్న క్యాంటిన్ ఎదుట ఆగస్టు 15వ తేదీ ఉదయం 10 గంటలకు జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం, ఐలవ్ కావలి సెల్ఫీ పాయింట్ కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం జరుగుతుందని ముఖ్య అతిథిగా టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర ఈ కార్యక్రమంలో పాల్గొంటారు .కావలి పట్టణ, కావలి రూరల్, దగదర్తి, అల్లూరు, బోగోలు మండలాల తెలుగుదేశం, బీజేపీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపారు.

కుటుంబ కలహాల నేపథ్యంలో కాలువలో దూకి యువకుడు ఆత్మహత్య

(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఆగస్టు 14)

మాచర్ల నియోజకవర్గం మాచర్ల పట్టణంలోని చక్క రాజేష్ కుటుంబ కలహాల నేపథ్యంలో కాలువలో దూకి యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మాచర్ల పట్టణంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మాచర్ల పట్టణానికి చెందిన చక్క రాజేష్ 30 సంవత్సరాలు, రెండు రోజుల క్రితం సోషల్ మీడియాలో తన కుటుంబంలో కలహాలు ఉన్నట్లు కలహాల నేపథ్యంలో ఆత్మహత్యకు పాల్పడుతున్నట్లు వీడియోను పోస్ట్ చేశారు. వీడియోని పోస్ట్ చేసిన తర్వాత రాజేష్ మాచర్ల పట్టణ శివారు ప్రాంతం జమ్మలమడక పరిధిలోని పెద్ద కాలువలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బుధవారం రాజేష్ బుగ్గవాగు రిజర్వాయర్ వద్ద శవమై తేలేడు. రాజేష్ మరణ వార్త విన్న స్నేహితులు బంధువులు శోకసంద్రంలో మునిగారు. రాజేష్ మృతిపై మాచర్ల రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

జాతీయ జెండాలు పంపిణీ చేసిన గుమ్మా రాముడు

(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఆగస్టు 14)

మండలంలో దేశభక్తితో ప్రతి ఒక్కరూ ప్రతి ఇంటి మీద జెండా ఎగరేయాలని భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జీ ఆదేశాలతో గిద్దలూరు మండలంలోని దిగువమెట్ట తండాలో ఉదయం ఇంటింటికి వెళ్లి జండా అందజేశారు. అలాగే ఆగస్టు 15వ తేదీ ఉదయం 8 గంటలకు ప్రతి ఇంటి మీద జెండా ఎగరేయాలని వారందరికి కూడా సూచనలు, సలహాలు ఇచ్చినట్లు గిద్దలూరు తాలూకా బీజేపీ కో-కన్వీనర్ గుమ్మ రాముడు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు విక్రం దిగోమెట్టచెంచు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

సిఐ రామానాయక్ శుభాకాంక్షలు తెలిపిన ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్

Happy Transfer
శ్రీ యం.రామానాయక్ గారికి
హృదయపూర్వక శుభాకాంక్షలు

(షణ్ముఖ వెలుగు, పామూరు, ఆగస్టు 14)

పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం రామా నాయక్ బదిలీపై గుంటూరు వెళుతున్న సందర్భంగా మంగళవారం స్థానిక అనిల్ గార్డెన్ నందు ఏర్పాటు చేసిన వీడ్కోలు సభలో పట్టణ రెండో ప్రాదేశిక ఎంపీటీసీ డాక్టర్ వెంకటేష్ పాల్గొని రామ్ నాయక్‌కు ధన్యవాదాలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆకుపాటి మాట్లాడుతూ ఏడు నెలల స్వల్ప సమయంలోనే మండల ప్రజలు మనల్ని పొందిన ఇంతటి అభిమాన సభ జరగడం విశేషమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు నాయకులు, పోలీస్ శాఖ వారు తదితరులు పాల్గొన్నారు.

బిజెపి ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా మోటార్ బైక్ ర్యాలీ

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 14)

బిజెపి ఒంగోలు అసెంబ్లీ పరిధిలోని ఒంగోలులో బిజెపి యువమోర్చా తలపెట్టిన హర్ ఘర్ తిరంగా మోటర్ సైకిల్ ర్యాలీ ఒంగోలు కర్నూలు రోడ్డు ఫ్లై ఓవర్ బ్రిడ్జి దగ్గర నుంచి కలెక్టర్ ఆఫీస్ వరకు జరిగింది. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. ర్యాలీ నుద్దేశించి బిజెపి ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ వై.సి. యోగయ్య యాదవ్ మాట్లాడుతూ రేపు ఆగస్టు 15న 78వ స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకుంటున్నాం గానీ దేశ విభజనకు ముందు రోజు 14 ఆగస్టు 1947లో జరిగిన మత హింస, రక్తపాతం, మహిళలపై జరిగిన ఆకృత్యాలు, చరిత్ర ఉన్నంత వరకు మర్చిపోలేమన్నారు. ఆ ఒక్కరోజే దాదాపు 5 నుండి 10 లక్షలమంది హిందువులు వూస కోతకు గురి కావటమే గాక వాళ్ళ ఆస్తులు దోచుకోవడం జరిగింది. అసలు భారత దేశ విభజనే ఒక కుట్ర పూర్వకముగా జరిగిందని, ఆనాటి బ్రిటిష్ పార్లమెంటు 1948 కల్లా భారత దేశ విభజన జరుగుతుందని బిల్లును ఆమోదించి అమలు చేయకుండా మత ప్రాతిపదికన విభజన జరగాలన్న ముస్లిం లీగ్ నాయకుల మాటలు విన్న ఆ నాటి వైస్రాయ్ లార్డ్ మౌంట్ బాటం కుట్ర పురితముగానే హడావుడిగా ఒక సంవత్సరం ముందుగా అంటే 1947 ఆగస్టు 15 ప్రజలు ఎక్కడ వుండాలని ఆలోచించే లోపే విభజన జరిగింది. మత ప్రాతిపదికన దేశం విభజించపడింది. భారత్‌లో ఉన్న ముస్లిమ్‌లందరూ అటు పాకిస్థాన్ ఇటు బంగ్లాదేశ్‌కు వలసలు జరిగుంటే బాగుండేది. అదే విథంగా పాకిస్థాన్, బంగ్లాదేశ్ లో ఉన్న హిందువులు సిక్కులు భారత్ వెట్కపు వస్తే బాగుండేది ఋవ జరగటానికి టైం లేక అనేకమంది హిందువులు, సిక్కులు ఊచకోతకు గురైనారని విమర్శిస్తూ మన దేశములో ఉన్న ఆనాటి నాయకులు జవహర్లాల్ నెహ్రూ, అబ్దుల్లా, పాకిస్థాన్‌లోని ముస్లిమ్ లీగ్ నాయకులైన మహమ్మద్ అలీ జిన్నా లాంటి నాయకులతో కుమ్మక్కై తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం దేశాన్ని విభజించారని యోగయ్య యాదవ్ విమర్శిస్తూ ఆనాటి విభజన సక్రమముగా జరగలేదు కనుకనే నేడు భారత దేశంలో 9 రాష్ట్రాలలో హిందువులు మైనారిటీలుగా ఉన్నారని తెలిపారు. అందుకే ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రజలలో దేశ సమైక్యత, సమగ్రత. జాతీయ భావాలు పెంపొందాలని, ప్రతి ఇంటిమీద మువ్వన్నెల జెండా రెపరెప లాడాలని ఇచ్చిన పిలుపు మేరకు ఈ కార్యక్రమము నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు శివారెడ్డి మాట్లాడుతూ గత నాలుగు రోజులుగా బిజెపి తరఫున ఆనేక కార్యక్రమాలు చేపట్టామని రేపు జాతీయ నాయకుల విగ్రహాలు పరిశుభ్రపరిచి పూల మాలలు వేసి దేశానికి వారు చేసిన సేవలు స్మరించుకొంటామనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువ మోర్చా అధ్యక్షులు దామోదర్, బాపట్ల ఇన్చార్జి కృష్ణారెడ్డి. గుర్రం రంగనాద, తిరుమలశెట్టి శ్రీరాములు, సంజీవ్ కుమార్ యాదవ్, రాయపాటి అజయ్, కావూరి వాసు, సీతారామయ్య, నాయక్, బొద్దులూరి ఆంజనేయులు, తానికొండసురేష్ యాదవ్, కటారి సుధాకర్ యాదవ్, విజయ్ మోడీ, ధనిశెట్టి రాము. లక్ష్మణ్, మహిళా నాయకురాలు విజయరావు, సత్యవతి, శ్రీలక్ష్మి, ఆనేక మంది కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

హర్ ఘర్ తిరంగా
జాతీయ జెండాతో
బైక్ ర్యాలీ

రామాలయంలో దద్దాల పూజలు

(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, ఆగస్టు 14)

మండలంలోని తిమ్మారెడ్డిపల్లి పంచాయతీ ఎలికావారిపల్లి గ్రామంలో "శ్రీ సీతా రామ లక్ష్మణ హనుమత్ సమేత గణపతి, నాభిశిల, శీతలాంబ, శిఖరకలశలి నూతన విగ్రహ ప్రతిష్ట మహా కుంభాభిషేక మహోత్సవం కార్యక్రమంలో కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. దద్దాల నారాయణ యాదవ్ రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామి వారి ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాస రెడ్డి,పంచాయతీ కన్వీనర్ , డైరెక్టర్ కస్థాల బాలాజీ, వైసీపీ నాయకులు ఆదినారాయణ రెడ్డి, వణుకూరి రామిరెడ్డి,మారెళ్ల వెంకటేశ్వర రెడ్డి,ఎస్సీ నాయకులు గురు ప్రసాద్, వంట్రా గురవయ్య, ఎలికా తిరుపతయ్య, ఎలికా శ్రీనివాసులు, ఎలికా వెంకటేశ్వర్లు, నేలపనేని నాగేంద్ర బాబు, వంట్రా వెంకట నారాయణ, నాగిరెడ్డి పల్లి సర్పంచ్ స్వర్ణ ఏడుకొండలురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వైద్యుల పై దాడులకు వ్యతిరేకంగా నినాదాలు

INDIAN MEDICAL ASSOCIATION
INDIAN DENTAL ASSOCIATION
ONGOLE
Protest Rally & Condolence
Hands that Heal
Should Not
BLEED
KOLKATA INCIDENT

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 14)

దేశంలో వైద్యులపై వైద్యశాలలపై వైద్య సిబ్బందిపై జరుగుతున్న దాడులలో పరాకాష్ట ఇటీవల కోల్‌కత్తలో జరిగిన అత్యాచారం, హత్య యావత్ భారతావని నివ్వెర పోయేలా జరిగిన సంఘటనకు నిరసనగా ఒంగోలు అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ ఝాన్సీ డాక్టర్ శ్రవణి డాక్టర్ శ్రీదేవి ఆధ్వర్యంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ మన్నే వీరయ్య చౌదరి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ జాలాది మణిబాబు, రాష్ట్ర పూర్వ అధ్యక్షులు, డా.రావిపాటి జయశేఖరుల నేత్రత్వంలో నిరసన ర్యాలీ, అశ్రు నివాళి అర్పించి, వైద్యులపై జరుగుతున్న దాడులు హత్యలు అత్యాచారాలు విధ్వంసాలను అరికట్టాలని, రక్షణ కల్పించాలని జిల్లా కలెక్టర్ లకు విన్నవించారు. ప్రాణాలు కాపాడుతున్న డాక్టర్లపై దాడి చేయడం దారుణమని డాక్టర్లపై దాడి చేస్తే వారిపై

నేడు వైసీపీ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ

(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఆగస్టు 14)

78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15న గురువారం ఉదయం 9 గంటలకు గిద్దలూరు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ దగ్గర ఉన్న గిద్దలూరు వైసీపీ కార్యలయంలో మార్కాపురం మాజీ ఎమ్మెల్యే, గిద్దలూరు నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి కుందూరు నాగార్జునరెడ్డి జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొంటారని వైఎస్సార్ సీపీ కార్యాలయ ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు పార్టీ శ్రేణులందరూ పాల్గొనాలని కోరారు.

కళ్యాణ శ్రీవెంకటేశ్వరస్వామి దేవస్థానం దర్వాజాలు, నిలుపు పూజల్లో మాజీ ఎమ్మెల్యే కదిరిబాబురావు దంపతులు

(షణ్ముఖ వెలుగు, సీఎస్‌పురం, ఆగస్టు 14)

మండలంలోని శీలంవారిపల్లె, సీఎస్ పురం కూడలిలో కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు నిర్మిస్తున్న శ్రీదేవి భూదేవి సమేత కళ్యాణ శ్రీవెంకటేశ్వరస్వామి దేవస్థానం దర్వాజాలు నిలుపు పూజల్లో బుధవారం మాజీ ఎమ్మెల్యే కదిరిబాబురావు, రాణి దంపతులు కుమారుడు భువనేష్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు .అనంతరం దర్వాజాలు నిలిపారు. ఈ కార్యక్రమంలో కదిరి బాబురావు రాణి దంపతులు కుమారుడు భువనేష్,అమెరికన్ ప్రోగ్రెసివ్ తెలుగు అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు చందు శ్రీనివాస్ మాధవి దంపతులు, కదిరి రమణయ్య రమణమ్మ దంపతులు కుటుంబ సభ్యులు, పలువురు నాయకులు, అభిమానులు ,స్థానికులు పాల్గొన్నారు.

స్వాతంత్ర దినోత్సవ స్ఫూర్తిని అందుకుని మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలి

ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 14)

స్వాతంత్ర దినోత్సవ స్ఫూర్తిని అందుకుని మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి అన్నారు. పేస్ ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో జరిగిన భారీ హర్ ఘర్ తరంగా ర్యాలీని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, కలెక్టర్ తమీమ్ అన్సారియా ప్రారంభించారు. ప్రధాన ఆకర్షణగా నిలిచిన 700 మీటర్ల జాతీయ జెండా ప్రదర్శన నిర్వహించారు. స్వాతంత్ర దినోత్సవ స్ఫూర్తితో మహనీయుల జీవితాలను వారు చేసిన త్యాగాలను స్మరించుకోవటం నేటి పౌరుల విద్యార్థుల బాధ్యత అని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ , ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు. 78వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పేస్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు 700 అడుగుల పొడవు గల జాతీయ జెండాతో నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ ప్రారంభించారు. పేస్ ఇంజనీరింగ్ కాలేజీ కాలేజీ కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్ ఆధ్వర్యంలో దాదాపు వెయ్యి మంది విద్యార్థినీ విద్యార్థులు ఈ ర్యాలీలు పాల్గొని వందేమాతరం అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఒంగోలు ఎమ్మెల్యే మాట్లాడుతూ 78వ స్వాతంత్ర దినోత్సవాలను పురస్కరించుకొని పేస్ ఇంజనీరింగ్ కళాశాల 700 అడుగుల గల జాతీయ జెండాను నగరంలో ప్రదర్శన చేస్తూ స్వాగతం అద్భుతం అని పేర్కొన్నారు. మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ పేద బడుగు బలహీన వర్గాలను టిడిపి ప్రభుత్వంకృషి చేస్తుందని అన్నారు. ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి ర్యాలీలో పాల్గొని 78వ స్వాతంత్ర దినోత్సవ కార్యక్రమం ముందు రోజు పేస్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు హర్ ఘర్ తిరంగా ర్యాలీని ఉత్సాహంగా నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా దేశభక్తియుతమైన అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ పాఠశాలలో హర్రర్ గారు తెలంగాణ ర్యాలీని నిర్వహిస్తున్నామని విద్యార్థులకు మహనీయుల త్యాగాలను వివరించే కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా ఒంగోలు కలెక్టర్ కార్యాలయం నుండి మినీ స్టేడియం వరకు జాతీయ జెండాని ప్రదర్శిస్తూ ర్యాలీగా కొనసాగించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జనసేన జిల్లా అధ్యక్షుడు షేక్ రియాజ్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

టీడీపీ తీర్థం పుచ్చుకున్న ఒంగోలు నగర మేయర్

ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ సమక్షంలో మేయర్, డిప్యూటీ మేయర్, వైసిపి కార్పొరేటర్లు టీడీపీలో చేరిక

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 14)

ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు స్వగ్రామం తూర్పు నాయుడుపాలెం గ్రామంలో ఒంగోలు నగర అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం అని కాంక్షిస్తూ దామచర్ల జనార్దన్ సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు వైసిపికి చెందిన ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, డిప్యూటీ మేయర్ వేమూరి సూర్యనారాయణ (బుజ్జి), వైసిపి కార్పొరేటర్లు. ఈ సందర్భంగా జనార్దన్ మాట్లాడుతూ ఒంగోలు నగర అభివృద్ధికి వీరంతా పార్టీలోకి రావడం సంతోషం, పార్టీ కోసం కష్టపడ్డ వారికి ఇబ్బంది లేకుండా అందరిని కలుపుకొని అభివృద్ధిలో ఒంగోలు నియోజకవర్గాన్ని ఉంచుతామని ఈ సందర్భంగా తెలిపారు.

పొదిలి తహసీల్దార్‌ను కలిసిన పలువురు టీడీపీ నేతలు

(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 14)

పొదిలి తహసీల్దార్‌ను టిడిపి మహిళా నాయకురాలు సోమిసెట్టి శ్రీదేవి, ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధికార ప్రతినిధి ఒగ్గు వెంకట్రామయ్య ,టీడీపి నాయకులు భూమా శ్రీను,మేడా చిన సుబ్బారావు, భూమా రాంబాబులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయనను శాలువాతో సత్కరించారు.

బాల కార్మిక వ్యవస్థను నిర్మూలిద్దాం

బాలల హక్కులను కాపాడుదాం

(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఆగస్టు 14)

జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశాల మేరకు "బాల కార్మిక వ్యవస్థ నుండి పిల్లలకు స్వేచ్ఛ" అనే కార్యక్రమంలో భాగంగా బుధవారం కనిగిరి పట్టణంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కార్మిక శాఖ, పోలీస్ శాఖ,కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ,స్వచ్ఛంద సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై పలు షాపులకు యజమానులకు అవగాహన కలిగించారు. పలు షాపులను తనిఖీ చేశారు. బడి,ఈడు పిల్లలు అందరూ బడిలోనే ఉండాలని 14 సంవత్సరాలలోపు పనిలో పెట్టుకుని పనిచేయుచుట చట్టరీత్య నేరమన్నారు. అలాగే 14 నుంచి 18 ఏళ్ల లోపు కౌమార బాలలను పనులలో పెట్టుకొని పని చేయించుట చట్టరీత్యా నేరమని అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ సుబ్బారాయుడు అన్నారు. ఎక్కడైనా బాలల హక్కులకు భంగం కలిగితే 1098, 112, 100, 18001027222 ఫోన్ చేసిన యెడల బాలలకు రక్షణ, భద్రత కల్పించబడుతుందని అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా గుడ్ హెల్ప్ ఫౌండేషన్ చైర్మన్ మంద్రు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ పేదరికాన్ని మరింత పెంచుతుందని, పిల్లల బాల్యాన్నీ దోపిడీ చేస్తుందని అన్నారు. బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించాలని సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లోనూ నిర్దేశించారని, ఆ దిశగా అందరూ కృషి చేసి బాలల హక్కులను పరిరక్షణకు పాటు పడాలని అన్నారు. కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్ గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, సార్డ్స్ సంస్థ కమ్యూనిటీ సోషల్ మొబిలైజర్ సలోమి, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలి

(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఆగస్టు 14)

కనిగిరి టౌన్ లో కళాశాల విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు అన్నా కాంటీన్ ద్వారా ప్రభుత్వం మధ్యాహ్న భోజనం అందించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ నాయకులు శేషయ్య కోరుతున్నారు. కనిగిరి టౌన్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు 50, ప్రభుత్వ జూనియర్ కళాశాల, విద్యార్థులు 150 మొత్తం 200 మంది మధ్యాహ్న భోజనం ఇంటి నుండి తెచ్చు కునే వెసులుబాటు లేకపోవడంతో పస్తులతో గడపలేక, ఒక పూట మాత్రమే కళాశాలకు హాజరవుతున్న స్థితి ఉంది. కనుక వీరికి ప్రభుత్వం ఆగస్టు 15వ తేదీ నుంచి ప్రారంభిస్తున్న.. అన్నా క్యాంటీన్ ద్వారా మధ్యాహ్న భోజనాన్ని అందించి వీరి చదువులు సాఫీగా సాగేందుకు ఎమ్మెల్యే, ప్రభుత్వ ఉన్నత అధికారులు తోడ్పడాలని ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ నాయకులు పీవీ శేషయ్య కోరుతున్నారు.

తెలుగుదేశంపార్టీ కార్యకర్తకు నివాళులర్పించిన ఎమ్మెల్యే జూలకంటి

(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఆగస్టు 14)

కుటుంబ కలహాల నేపథ్యంలో క్షణికావేశంలో ఆత్మహత్య చేసుకున్న తెలుగుదేశం పార్టీ కార్యకర్త చక్క రాజేష్ మృతదేహాన్ని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి సందర్శించారు. బుధవారం మాచర్ల పట్టణ ప్రభుత్వ ఆసుపత్రిలో రాజేష్ పార్థివ దేహంపై రాజేష్ చివరి కోరిక ప్రకారం తెలుగుదేశం పార్టీ జెండాను ఉంచి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. రాజేష్ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందన్నారు. తెలుగుదేశం పార్టీ క్రియాశీలక కార్యకర్త సోషల్ మీడియాలో క్రియాశీలకంగా పనిచేస్తున్న రాజేష్ మరణం వార్త తెలుగుదేశం పార్టీకి తీరని లోటు అని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సతీమణి నారా బ్రాహ్మణి సోషల్ మీడియా ద్వారా రాజేష్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పలువురు పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు చిన్నారి మృతదేహానికి నివాళు లర్పించారు.

మున్సిపాలిటీ, తహశీల్దార్ కార్యాలయంలో జెండా వందనంలో పాల్గొననున్న ఎమ్మెల్యే ముత్తుముల



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఆగస్టు 14)

ఆగష్టు 15వ తేదీ గురువారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి 8.30గంటలకు గిద్దలూరు నగర పంచాయతీ కార్యాలయంలో, ఉదయం 9.00గంటలకు గిద్దలూరు మండల రెవెన్యూ కార్యాలయంలో జరిగే జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలలో పాల్గొంటారని తెలుగు దేశం పార్టీ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపారు.

హిందువుల పై రాహుల్ గాంధీ వ్యాఖ్యలను ఖండించిన బీజేపీ యువమోర్చా జిల్లా అధ్యక్షులు పువ్వాడి దామోదర్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 14)

పార్లమెంట్‌లో రాహుల్ గాంధీ నాటకీయంగా మాట్లాల దాడికి పాల్పడ్డారు. వేలాదిమంది సిక్కుల ఊచకోతకు కారణం కాంగ్రెస్ పార్టీనే, అలాంటిది దెయ్యాలు వేదాలు వల్లించినట్టుగా కాంగ్రెస్ కపట నాటకాలు మానుకోవాలని, హిందు సమాజం ఎప్పుడు శాంతి మార్గంలోనే ఉందన్నారు. విపక్ష హోదాలో రాహుల్ తనని తాను నిరూపించుకునే భ్రమలో ఉన్నారు ,ఈ జోష్‌లో హిందువులు హింసా ప్రవృత్తి గలవారని వ్యాఖ్యానించారు. ధర్మప్రచారంలోనే గాని తిరిగి ధర్మంలోకి తీసుకు వచ్చే సమయంలోను హింసా మార్గంలో నడవలేదన్నారు. యావత్ భారతదేశ ప్రజలకు రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలని దామోదర్ డిమాండ్ చేశారు. ఈ మాటలతో హిందువులపై కాంగ్రెస్ వైకరి ఏంటో తెలిసిందన్నారు.

గిద్దలూరు సిఐలుగా బాధ్యతలు స్వీకరించిన రామకోటయ్య, సురేష్

(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఆగస్టు 14)

ప్రకాశం జిల్లా గిద్దలూరు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా జె రామకోటయ్య, అర్బన్ సిఐగా సురేష్‌లు బుధవారం బాధ్యతలు చేపట్టారు. పట్టణానికి చెందిన పలువురు రాజకీయ ప్రముఖులు, స్వచ్చంద సంస్థల ప్రతినిధులు కొత్త సిఐలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఇరువురు సిఐలు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్‌ను కలిసి పూల కుండీలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

గొబ్బూరు గ్రామంలో వంద అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ

(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, ఆగస్టు 14)

మండలంలోని గొబ్బూరు గ్రామంలో సర్పంచి అంగిరేకుల ఆదినారాయణ యాదవ్ ఆధ్వర్యంలో హర్ తిరంగా కార్యక్రమం నిర్వహించారు. సర్పంచి ఆధ్వర్యంలో వంద అడుగుల జాతీయ జెండాను ఏర్పాటు చేసి పాఠశాల విద్యార్థిని, విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ముందస్తుగానే ఘనంగా నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉంది అన్నారు. ఈ సందర్భంగా గొబ్బూరు గ్రామంలో ఉన్న పాఠశాలలో వేడుకలు ఘనంగా నిర్వహించాలన్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థులతో కలిసి భారీగా ర్యాలీ నిర్వహించారు.

ఎమ్మెల్యే కందుల ఆదేశాలతో డ్రైనేజీలకు మరమ్మతులు

(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 14)

మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు డ్రైనేజీ మరమ్మతులకు తెలుగుదేశం నాయకులు పూనుకున్నారు. తెలుగుదేశం నాయకుల ఆధ్వర్యంలో బుధవారం మున్సిపల్ సిబ్బంది డ్రైనేజీ కాలువకు మరమ్మత్తులు చేపట్టారు. పొదిలి నవాబ్ మిట్ట ప్రాంతంలో సమస్యలపై తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు. సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ పరిష్కార మార్గాలు చూపుతున్న తెలుగుదు దేశం నాయకులను ప్రజలు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కాలేషా, తదితరులు పాల్గొన్నారు.

మహిళా సమైక్య సభ్యులతో త్రివర్ణ పతాక జెండాలతో ర్యాలీ

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 14)

ఆగస్టు 15 పురస్కరించుకొని 19వ డివిజన్లో మహిళా సమైక్య సభ్యులతో త్రివర్ణ పతాక జెండాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 19 అధ్యక్షులు మారుతి రావు పాల్గొని డివిజన్లోని వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎం.రామారావు, లక్ష్మీనారాయణ, సత్యనారాయణ, ఆర్ పి రాజేశ్వరి, సచివాలయ సిబ్బంది ప్రభాకర్, సుబ్బయ్య, అడ్మిన్ శ్రీదేవి, వాలంటీర్ రేవతి, తదితరులు పాల్గొన్నారు.

ఒంగోలు నగరంలో పోలీసుల ముమ్మర తనిఖీలు

సరైన పత్రాలు లేని వాహనాలను పీవీఆర్ పాఠశాలకు తరలింపు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 14)

ఒంగోలు నగరంలో బుధవారం పోలీసులు విస్తృతంగా పోలీసులు తనిఖీలు చేపట్టారు. ప్రధానంగా కర్నూల్ రోడ్డు, బైపాస్,ఆర్టీసీ డిపో, అద్దంకి బస్టాండ్, కొత్తపట్నం బస్టాండ్, కలెక్టరేట్, ట్రంకు రోడ్డు, పాత జిల్లా పరిషత్తు, భాగ్యనగర్, ప్రాంతాలలో పోలీస్‌లు బృందాలుగా ఏర్పడి వాహనాలు తనిఖీలు నిర్వహిస్తున్నారు. ప్రధానంగా వాహనానికి సంబంధించిన సి.బుక్, లైసెన్సు, ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికెట్ లేని వాటిని పోలీసులు స్వాధీనం చేసుకుని ఒంగోలు నగరంలోని పీవీఆర్ బాలురు పాఠశాలకు తరలించారు. జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ బాధ్యతలు స్వీకరించిన దగ్గర నుంచి నగరంలో ట్రాఫిక్ అంతరాయం లేకుండా ఉండేందుకు చర్యలు చేపట్టారు. అలాగే వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ రూల్స్ పాటించాలని మైకు ద్వారా ప్రచారం నిర్వహించారు. నగరంలో ఎలాంటి అల్లర్లు జరగకుండా రెచ్చిపోకుండా ఉండేందుకు ముందస్తుగా వివాహన తనిఖీలు చేపట్టారు. బుల్లెట్ వాహనానికి సంబంధించి కంపెనీ ఇచ్చిన సైలెన్సర్ కాకుండా ప్రైవేట్ సైలెన్సర్ వాడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ తనిఖీలు కార్యక్రమంలో ఒంగోలు వన్ టౌన్ సిఐ నాగరాజు, చీమకుర్తి ట్రాఫిక్ పోలీసులు, ట్రాఫిక్ సి ఐ పాండురంగారావు, రూరల్ సీఐ శ్రీకాంత్, ఎస్సై బాబురావు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వైసీపీ భూస్వాములు ఆక్రమించిన 60 ఎకరాలకు కాపలా

ఎస్సీ ఎస్టీలు ఆక్రమించిన 10 ఎకరాల్లో ప్రవేశ నిషేధ బోర్డులు

77 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో ఇంకా ఏమిటి వివక్ష

తాళ్లూరు రెవెన్యూ అధికారుల కుల వివక్షపై జేసీకి ఫిర్యాదు చేసిన దళిత నేత నీలం

ఫోటోలతో సహా నివేదిక ఇవ్వాలని తహసిల్దారుకు జెసి గోపాలకృష్ణ ఆదేశం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 14)

తాళ్లూరు మండలం చింతల పాలెంలోని వైసీపీ భూస్వాములు ఆక్రమించుకున్న వాగు పోరంబోకు భూమికి కాపలాగా ఉన్న రెవెన్యూ అధికారులు, ఎస్సీ ఎస్టీలు సాగు చేసుకుంటున్న భూముల్లో ప్రవేశం నిషిద్ధం అని హెచ్చరిక బోర్డులు పెట్టారని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు జిల్లా జాయింట్ కలెక్టర్ రోణంకి గోపాలకృష్ణకు ఫిర్యాదు చేశారు. బుధవారం నాగేంద్ర చింతలపాలెం మాల, మాదిగ, ఎరుకల కులస్తులతో కలిసి జాయింట్ కలెక్టర్ ను ఆయన ఛాంబర్లో కలిశారు. చింతలపాలెంలో సుమారు 70 ఎగరాల వాగు పోరంబోకు భూముల్లో 60 ఎకరాలను సొంత భూములున్న కమ్మ రైతులు ఆక్రమించి సాగు చేసుకుంటున్నారని, 14 కుటుంబాల మాల మాదిగ ఎరుకుల కులాల వ్యక్తులు 10 ఎకరాల భూమి ఆక్రమించి పంటలు పండించుకుంటున్నారని నాగేంద్ర తెలిపారు. నిజానికి కమ్మ రైతుల సాగు చేసుకుంటున్న 60 ఎకరాల భూమి కూడా మొదట ఎస్సీ ఎస్టీలు తరతరాల నుండి రాయి రప్ప ఏరి బాగు చేసిన భూమేనన్నారు. 2021లో చింతలపాలెం గ్రామానికి చెందిన లేళ్ల బ్రహ్మయ్య తదితరులు ఈ భూముల్ని ఎస్సీ ఎస్టీల నుండి దౌర్జన్యంగా లాక్కున్నారని, ఈ క్రమంలో ఎస్సీ ఎస్టీలపై దాడి చేశారని, కమ్మ కుల నిందితులపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదయిందన్నారు. ఎస్సీ ఎస్టీలకు 10 ఎకరాలు మాత్రమే మిగిలిందని, ఆ 10 ఎకరాల్లో కూడా ఎస్సీ ఎస్టీలను లేకుండా చెయ్యాలని ఆ భూముల చుట్టుపక్కల కమ్మ రైతులు కుట్ర పన్నారన్నారు. ఇందులో భాగంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎడ్ల మల్లయ్య జూన్ 14న ఎస్సీ ఎస్టీలు సాగు చేసిన సజ్జ పంటను ట్రాక్టర్ తో తొక్కించి ధ్వంసం చేశారని, అడ్డుపడిన ఎస్సీ ఎస్టీలపై దౌర్జన్యం చేశారని, కులం పేరుతో తిట్టి అవమానించారని నాగేంద్ర జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ క్రమంలో ఈ భూములు ప్రభుత్వానికి చెందినవి కావడంతో జూన్ 21న జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశారని, జిల్లా కలెక్టర్ ఒంగోలు ఆర్డీఓను భూములను పరిశీలించి నివేదిక ఇవ్వాలని ఆదేశించారని తెలిపారు. అయితే ఒంగోలు ఆర్డీఓ సుబ్బారెడ్డి, ఎస్సీ ఎస్టీలు సాగు చేసుకుంటున్న 10 ఎకరాల భూముల్లో పంట ధ్వంసం వైసీపీ కమ్మ కులస్తుడు ఎడ్లమల్లయ్యకు అండగా నిలిచిన వీఆర్వో రమణారెడ్డిని కాపాడేందుకు భూముల దగ్గరకు వెళ్లలేదన్నారు. జాయింట్ కలెక్టర్ చెప్పారని, ఎస్సీ ఎస్టీలు సాగు చేసే 10 ఎకరాల భూముల ముందు హెచ్చరిక బోర్డులు పెట్టి, ఈ భూముల్లో ప్రవేశం నిషేధం అని బోర్డుల్లో రాశారన్నారు. అయితే 60 ఎకరాలు సాగు చేసుకుంటున్న వైసిపి భూస్వాములు ఆక్రమించిన 60 ఎకరాల ముందు మాత్రం ఎలాంటి బోర్డులు పెట్టలేదన్నారు. చట్టం అందరికీ సమానం అనేది ఎస్సీ ఎస్టీల విషయంలో వివక్షకు గురవుతుందని నాగేంద్ర జాయింట్ కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. 77 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో ఎస్సీ ఎస్టీల పట్ల కుల వివక్ష ఇంకా కొనసాగుతూనే ఉందనేందుకు చింతలపాలెం ఆక్రమిత భూములపై రెవెన్యూ అధికారులు వ్యవహరించిన తీరు తాజా ఉదాహరణ అన్నారు. స్పందించిన జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ వెంటనే తాళ్లూరు తాసిల్దార్ సింగారావుకు ఫోన్ చేసి మాట్లాడారు. అభ్యంతరం లేని పోరంబోకు భూమి అయితే ఇరు వర్గాల మధ్య నెలకొన్న సమస్యను పరిష్కరించాలని, అభ్యంతరం ఉన్న ప్రభుత్వ భూమి అయితే ఇరువర్గాల భూముల ముందు హెచ్చరిక బోర్డులు పెట్టాలని, వారం రోజుల్లో ఫోటోలతో కూడిన నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ ని కలిసిన వారిలో మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము సృజన్ మాదిగ, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య, బాధితులు ఇట్టా రూతమ్మ, ఇట్టా కోటేశ్వరరావు, బూదాల యేసమ్మ, వేము బాలమ్మ, చెరుకూరి నాగ రత్తాలు, జగన్నాథం రామచంద్రయ్య, జగన్నాథం వెంకట స్వామి తదితరులు ఉన్నారు.

దీక్షా యువజన సేవా సంస్థ లోగోను ఆవిష్కరించిన సబ్ కలెక్టర్ రాహుల్ మీనా

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఆగస్టు 14)

సామాజిక సేవా , యువతను భాగస్వామ్యంతో అవగాహన కార్యక్రమాలు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు నూతనంగా స్థాపించిన దీక్షా యూత్ సర్వీస్ ఆర్గనైజేషన్ లోగోను సబ్ కలెక్టర్ రాహుల్ మీనా , సాధన కళాశాల ప్రదనానచార్యులు కప్పగంతుల మధు సూదన్ , బాలుర పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు చంద్ర శేఖర్ రెడ్డి తదితరులు ఆవిష్కరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ రాహుల్ మీనా గతం నుంచి చేసిన పలు అవగాహన, స్వచ్ఛంధ కార్యక్రమాల వివరాలు అడిగి తెలుసుకుని దీక్ష సంస్థ అధ్యక్షులు శ్రీధర సాయి సుబ్బారావును అభినందించారు. మరిన్ని కార్యక్రమాలు చేయాలని వారు కూడా కార్యక్రమాల నిర్వహణకు సంప్రదించి యువత ఉత్తేజ పరిచి కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. అదేవిధంగా గతంలో జిల్లా స్థాయిలో ఎన్ వై కే సంస్థ నుంచి ఉత్తమ ప్రతిభ కనపరిచినందుకు గాను ఉత్తమ నేషనల్ యూత్ వాలంటీర్ అవార్డు ప్రకాశం జిల్లా తరపున తీసుకోవడం పట్ల శుభాకాంక్షలు తెలిపారు.

తాటిపర్తికి నివాళులర్పించిన ఎంపీ మాగుంట

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 14)

ఒంగోలు, భాగ్యనగర్ 3వ లైన్‌లో కోల్ సొసైటీ అధ్యక్షుడు తాటిపర్తి సుబ్బారెడ్డి అనారోగ్యం కారణంగా మృతి చెందారు. వారి భౌతిక కాయానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, మాగుంట రాఘవరెడ్డి పాల్గొన్నారు.

సుభాష్ చంద్రబోస్‌కు ఘన నివాళులు

(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఆగస్టు 14)

హర్ గర్ తీరంగా కార్య క్రమంలో భాగంగా గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అపిసెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలో గిద్దలూరు పట్టణంలో నంద్యాల రోడ్డులోని స్వతంత్ర సమర యోధులు సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జేవీ నారాయణ మాట్లాడుతూ స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తిని ప్రకటింపజేయడమే హర్ ఘర్ తిరంగా ముఖ్య లక్ష్యమన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జెవి నారాయణ, జిల్లా మేథో కమిటీ మెంబర్ రెడ్డి, మల్లారెడ్డి, సీనియర్ నాయకులు మారుతి ప్రసాద్, గిద్దలూరు రూరల్ మండలం అధ్యక్షులు కె.తిరుపాల్ రెడ్డి, జిల్లా ఓబిసి కార్యదర్శి వీర చక్రము, గిద్దలూరు పట్టణ జనరల్ సెక్రటరీ మునగ నూరి రామకృష్ణ, వేమూరి శ్రీనివాసులు పాల్గొన్నారు.

షణ్ముఖ
వెలుగు
ePaper
www.shanmukhavelugu.com

అంబేద్కర్ గురించి మాట్లాడే నైతిక అర్హత జగన్ మోహన్‌రెడ్డికి లేదు

కులాలు మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం జగన్ చేస్తున్నారు

ఫేక్ ప్రచారాలతో వైఎస్ఆర్సీపీ మరోసారి బుద్ధి బయటపెట్టింది

గత ఐదేళ్లలో నా ఎస్సీలు అని పదే పదే చెప్పడం తప్ప దళితులకు చేసింది శూన్యం

జగన్ ప్రభుత్వంలోనే దళితులకు రక్షణ లేకుండా పోయింది

దళిత బిడ్డ డాక్టర్ సుధాకర్ ను పొట్టన పెట్టుకున్న ప్రభుత్వం జగన్ మోహన్ రెడ్డిది

డ్రైవర్ సుబ్రమణ్యంను చంపి డోర్ డెలివరీ చేసింది వైసీపీ ఎమ్మెల్సీ కాదా?

(షణ్ముఖ వెలుగు, అద్దంకి, ఆగస్టు 14)

వైసీపీ నేతల తప్పుడు ప్రచారాలపై విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఎన్నికల్లో వైసీపీకి ప్రజలు బుద్ధి చెప్పినా ఆ పార్టీ నేతల తీరు మారలేదని అన్నారు. దళిత బిడ్డలకు న్యాయం చేయలేని జగన్ మోహన్ రెడ్డి అంబేద్కర్ పేరుతో కుల రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. పేరుకు అంబేద్కర్ విగ్రహం పెట్టి... పెద్ద పెద్ద అక్షరాలతో తన పేరు రాయించుకుని తన ప్రచార పిచ్చిని చాటుకున్నట్లు తెలిపారు. అంబేద్కర్ పేరు కన్నా జగన్ పేరు పెద్దదిగా ఉండడం గమనించిన అంబేద్కర్ అభిమానులు జగన్ పేరు తొలగించి ఉండవచ్చునని అభిప్రాయం వ్యక్తం చేశారు. దాన్ని నేడు ఫేక్ జగన్ రెడ్డి ఫేక్ వార్తలు సృష్టించి టీడీపీ, ప్రభుత్వంపై బురద చల్లేందుకు యత్నిస్తున్నాడని అన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు అంబేద్కర్ సృతివనం ఏర్పాటుకు హామీ ఇచ్చినా జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత హడావిడిగా అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసినట్లు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. మహనీయుడు అంబేద్కర్ విగ్రహ ఏర్పాటులో కూడా జగన్ బ్యాచ్ అండ్ కో చేతి వాటం ప్రదర్శించినట్లు చెప్పారు. రూ. 177 కోట్ల బడ్జెట్ ను రూ. 404 కోట్లకు పెంచి రూ. 250 కోట్లకు పైగా కొట్టేసిన మాట నిజం కాదా జగన్ రెడ్డి అని ప్రశ్నించారు. జగన్‌కు ఉన్న ప్రచార పిచ్చి కారణంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విదేశీ విద్యా పథకాన్ని రద్దు చేసి తన పేరు పెట్టి అంబేద్కర్ ను అవమానించిన వ్యక్తి జగన్ రెడ్డి అన్నారు. “జగన్ మోహన్ రెడ్డి అధికారంలో ఉండగా రాష్ట్రంలో సుమారు 6,035 మంది దళితులపై దాడులు జరిగాయి, 33 మంది దళితులు హత్యకు గురయ్యారు. ఎన్సీఆర్బీ నివేదిక ప్రకారం జగన్ హయంలో దళితులపై దాడుల్లో ఆంధ్రప్రదేశ్ 7వ స్థానంలో నిలిచింది అంటే దళితులకు జగన్ మోహన్ రెడ్డి ఎలాంటి ప్రాధా న్యత ఇచ్చారో అర్థం చేసు కోవచ్చు. కరోనా సమయంలో మాస్క్ అడిగినందుకు దళిత బిడ్డ డాక్టర్ సుధాకర్‌పై పిచ్చివాడనే ముద్రవేసి చంపిం చింది జగన్ ప్రభుత్వం. సాక్ష్యాత్తు వైసీపీ ఎమ్మెల్సీ అనంత బాబు, దళితుడు అయిన తన డ్రైవర్ సుబ్రమణ్యంను చంపి డోర్ డెలివరీ చేస్తే ఎలాంటి చర్యలు చేపట్టలేదు జగన్ రెడ్డి. మద్యం రేట్ల పెంపు పై ప్రశ్నించినందుకు చిత్తూరు జిల్లా యువకుడు ప్రకాశ్ ను చంపేశారు. ఇలాంటి ఘోరాలు చేసిన దళిత ద్రోహి జగన్‌రెడ్డి తెలుగుదేశం పార్టీ పై విష ప్రచారం చేయడం హాస్యాస్పదమని” మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. ఇంత మంది దళితులను పొట్టన పెట్టుకున్న జగన్‌కు అంబేద్కర్ గురించి మాట్లాడే నైతిక అర్హత లేదని పేర్కొన్నారు.

రాష్ట్ర ప్రజలకు 78వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఆగస్టు 14)



78 ఏళ్ల స్వాతంత్ర్యంలో భారతదేశం ఎంతో అభివృద్ధిని సాధించిందని. ప్రపంచ పటంలో భారతదేశానికి ఒక ప్రత్యేకతను చాటుకున్న ఈ స్వాతంత్ర దినోత్సవాన్ని దేశ ప్రజలందరూ ఆనందంగా పండుగ లాగా జరుపుకోవాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆకాంక్షించారు. ఎంతో మంది మహనీయుల త్యాగ ఫలితమే ప్రస్తుతం మనం స్వేచ్ఛగా బ్రతకడానికి కారణమన్నారు. అనేక మంది మేధావులు దేశ ప్రజలలో స్వాతంత్ర్య కాంక్షను రగిలించారన్నారు.భారతదేశం మానవజాతి ఆవిర్భావ వికాసాలకు, ఉత్కృష్టమైన ఆధ్యాత్మిక తాత్విక చింతనకు, ఉన్నతమైన నాగరికతకు, సాంప్రదాయాలకు పుట్టినిల్లని, భారత స్వాతంత్ర్య పోరాట చరిత్రనూ ఆదర్శాలనూ, నేటి తరానికి తెలియజేయాలనే సత్సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు సారధ్యంలో కొనసాగుతుందని తెలిపారు. రానున్న రోజులలో రాష్ట్ర ప్రభుత్వం ప్రగతి బాటలో సంక్షేమ అభివృద్ధి దిశగా పరిపాలన కొనసాగిస్తుందని ఓ ప్రకటనలో తెలిపారు.

---

700 అడుగుల జాతీయ జెండాతో ప్రదర్శన

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 14)

హర్ ఘర్ తిరంగా అంటూ దేశ ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపునకు స్పందనగా ఒంగోలు నగరంలో 700 అడుగుల జాతీయ జెండాతో విద్యార్థులు భారీ ప్రదర్శన నిర్వహించి తమ దేశభక్తిని చాటుకున్నారు. విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో ఒంగోలు నగరంలోని భాష్యం విద్యా సంస్థలు విద్యార్థులు బుధవారం ఒంగోలులోని మినీ స్టేడియం నుంచి చర్చి సెంటర్ వరకు రెండు కిలోమీటర్ల మేర 700 అడుగుల జాతీయ జెండాతో ప్రదర్శన నిర్వహించారు. భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేస్తూ విద్యార్థులు చేసిన ప్రదర్శన పట్టణ వాసులను ఆకట్టుకుంది. చర్చిసెంటర్‌లో జాతీయ జెండా ధరించిన విద్యార్థులు మానవ హారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థి జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు రాయపాటి జగదీష్, భాష్యం

కానిస్టేబుళ్ల కుటుంబాలకు పోలీసుల ఆర్థికచేయూత

బాసటగా నిలిచిన పోలీసులు అభినందనీయులు

జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, ఆగస్టు 14)

తాళ్లూరు పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తూ గుంటూరు జిల్లా, తుళ్లూరు పరిధిలో బందోబస్త్ విధులు నిర్వహిస్తూ 2023 మే 24 వ తేదీన పాముకాటు వలన మరణించిన ఇ.పవన్ కుమార్ కుటుంబ సభ్యులకు తోటి 2012 బ్యాచ్‌కు చెందిన పోలీసు (సివిల్, ఏఆర్, ఇతర జిల్లాల పోలీసులు) తమ వంతు సాయంగా సేకరించిన రూ. 6,97,492, 2009 బ్యాచ్‌కు చెందిన పోలీసులు తమ వంతు సాయంగా సేకరించిన రూ.1,05,000, మొత్తం రూ. 8, 02,492 నగదును అలాగే పొదిలి పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూన్న 2022 ఫిబ్రవరి 5 వ తేది గుండె పోటుతో మరణించిన కె.శివరామకృష్ణ గౌడ్ కుటుంబ సభ్యులకు తోటి 2012 బ్యాచ్‌కు చెందిన సివిల్ పోలీసులు తమ వంతు ఆర్థిక సాయంగా సేకరించిన రూ. 2,32,800 నగదును బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మరణించిన కానిస్టేబుళ్ల కుటుంబ సభ్యుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పిల్లలను చక్కగా చది వించాలని సూచించారు. పోలీసు శాఖ వారికి అండగా నిలుస్తుం దని, ఏదైనా సమస్య ఉన్న నేరుగా తనను కలవవచ్చని ఎస్పీ అన్నా రు. పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తూ చనిపోయిన పోలీసు సిబ్బంది కుటుంబాల సంక్షేమంకు అన్ని చర్యలు తీసుకొని వారికి అన్నీ విధాల అండగా ఉంటానని తెలిపారు. విధి నిర్వహణలో మరణించిన తమ సహోద్యోగుల కుటుంబాలకు తోటి బ్యాచ్ పోలీసులు ఆర్థిక సహాయం అందించి అండగా నిలవడం అభినందనీ యమన్నారు.

ఒంగోలు నియోజకవర్గ ప్రజలకు 78వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు

వైసీ యోగయ్య యాదవ్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 14)

78వ స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకుంటున్న 140 కోట్లమంది భారత దేశ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ, ఒంగోలు నియోజకవర్గ ప్రజలకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలను బిజెపి నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ వై.సి యోగయ్య యాదవ్ తెలిపారు. ఎంతో మంది మహనీయుల త్యాగ ఫలితమే ప్రస్తుతం మనం స్వేచ్ఛగా బతకడానికి కారణమన్నారు. ప్రతి ఒక్కరూ తమ తమ ఇళ్లపై జాతీయ జెండాను ఆవిష్కరించాలని ఆయన కోరారు.

రాష్ట్ర ప్రజలకు 78వ స్వాత్రంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

మాజీమంత్రి శిద్దా రాఘవరావు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 14)

బ్రిటీష్ వారి పాలన నుండి విముక్తి పొందటానికి నిర్వహించిన జాతీయోద్యమంలో ఎందరో మహానుభావులు,త్యాగధనులు పోరాటాలు చేశారు. దేశ విముక్తి కోసం చేసిన పోరాటం ప్రపంచంలోనే అపూర్వమైనది. దీర్ఘకాలంగా సాగిన పోరాటంలో ఎంతోమంది స్ఫూర్తి ప్రదాతలు అసువులు బాసారు. వారి త్యాగ ఫలితమే ఈ రోజు మనం అనుభవిస్తున్న స్వాత్రంత్రం.భారత దేశ సార్వభౌమత్వన్నీ సమగ్రతను కాపాడుకోవడం మన భాద్యతగా భావించాలి.స్వాత్రంత్ర్యం కోసం పోరాడిన త్యాగధనులకు నివాళులు అర్పిస్తూ గర్వంగా త్రివర్ణ పతకానికి సెల్యూట్ చేద్దాం.స్వాత్రంత్య దినోత్సవం సందర్భంగా ప్రజలందరికి శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు మాజీమంత్రి శిద్దా రాఘవరావు ఒక ప్రకటన విడుదల చేశారు.

వాహనదారులు వాహనాలకు నెంబర్ ప్లేట్లు అమర్చాలి

(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 14)

ప్రకాశం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పొదిలి పట్టణంలోని పెద్ద బస్టాండ్, చిన్న బస్టాండ్ సెంటర్లో వాహనాలు తనిఖీ నిర్వహించి నెంబర్ ప్లేట్లు లేని వాహనాలను, సైలెన్సర్ మార్చి పెద్ద శబ్దం చేసే వాహనాలను గుర్తించి వాటిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వాహనదారులందరూ తమ తమ వాహనాలకు తప్పనిసరిగా నెంబర్ ప్లేట్లను అమర్చవలెను అదేవిధంగా కంపెనీ తో వచ్చే సైలెన్సర్లు మాత్రమే ఉపయోగించవలెను. అలాగాక నెంబర్ ప్లేట్ల స్థానంలో వివిధ రకాల రాతలను లేదా చిత్రాలను ఉపయోగించడం, విపరీతమైన శబ్దం చేసే సైలెన్సర్లను ఉపయోగించడం మోటార్ వెహికల్ చట్ట ప్రకారం నేరం కనుక అలాంటి వాహనాలను చట్టపరంగా సీజ్ చేయడం జరుగుతుందని, ఈ సందర్భంగా పొదిలి పట్టణము, పొదిలి మండలంలోని గ్రామల ప్రజలందరికీ పోలీస్ శాఖ తరపున విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISH-NA DASS AND PRINTED AT HARI PRINT-